



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 27 జూలై 2025 11 పేజీలు


# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కష్టాలే కష్టాలు



- ఇసుక ధరలు, కూలీల కొరత..
- నిర్మాణాలు నత్తనడకన



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం లబ్ధిదారులకు నూతన ఆశలు కలిగించినా, వాస్తవ నిర్మాణంలో మాత్రం ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయి. నిర్మాణ పనులు అనుకున్నంత వేగంగా సాగకపోవడానికి ధరల పెరుగుదల, కూలీల కొరత, విధానాల లోపాలు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి.

2లో

సామాజిక న్యాయానికి

## కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్

- బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం పొందిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు
- బీసీ బిల్లు విషయంలో బిజెపి రాజకీయం చేస్తుంది
- రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ పరిరక్షణలో చారిత్రాత్మకంగా నిలుస్తుందని, బడుగు బలహీన వర్గాలకు నిరంతరం అండగా నిలుస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.బీజేపీ పార్టీ ఇచ్చే వాగ్దానాలు అంతా బూటకమని, సామాజిక న్యాయానికి పూర్తిగా వ్యతిరేకమని ఆయన విమర్శించారు."బలహీన వర్గాల ముఖ్యమంత్రి ప్రకటించిన బీజేపీ, కనీసం శాసనసభ పక్ష నాయకుని కూడా బీసీలకు ఇవ్వలేకపోయింది. ఉన్న బలహీన వర్గాల నాయకుడు బండి సంజయ్‌ను అకారణంగా తొలగించారు," అని మండిపడ్డారు. ఇటీవల జరిగిన ఐదు శాసనమండలి స్థానాల నామినేషన్లలో అన్ని పార్టీలూ సామాజిక న్యాయం పాటించగా, తమ ప్రభుత్వం ముగ్గురు మంత్రులను బడుగు వర్గాల నుండి ఎంపిక చేసి సామాజిక న్యాయాన్ని అమలు చేస్తోందని తెలిపారు.బీజేపీ పార్టీ మాత్రం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, రామచంద్రరావు వంటి బడుగు వర్గాల వ్యతిరేకినే అధ్యక్షుడిగా నియమించడం దానికి నిదర్శనమన్నారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఉద్దేశించి... "ముందుగా మీరు మీ మంత్రి పదవికి రాజీనామా చేసి, బలహీన వర్గాలకు చెందిన అరవింద్, ఈటల రాజేందర్ ,(మిగతా 2లో)

## ఆగస్టు 15 లోపు రెవెన్యూ దరఖాస్తులు పరిష్కరించాలి


- రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పనిచేయాలి
- తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం తెలపాలి..
- రెవెన్యూ సమావేశంలో అధికారులను ఆదేశించిన కలెక్టర్.

2లో



## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తాం

- పదేళ్లుగా ప్రజలు ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరింది
- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



సూర్య పెగడపల్లి

అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని, గత పదేళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.మండలం కేంద్రంలోని రాజ రాజేశ్వర రెడ్డి కళ్యాణ మండపంలో శనివారం అర్హులైన 4,468 లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు, 62 మంది లబ్ధిదారులకు 62 లక్షల 7 వేల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి మంత్రి (మిగతా 2లో)

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కష్టాలే కష్టాలు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**



**- ప్రారంభంలో స్పష్టతలేకపోవడం.. నష్టానికి దారి**

ప్రభుత్వం తొలుత ఎలాంటి ఆంక్షలు లేకుండానే దరఖాస్తులు స్వీకరించడంతో అనేక లబ్ధిదారులు ముందుగానే ఇండ్ల నిర్మాణం ప్రారంభించారు. కానీ అనంతరం విడుదలైన నిబంధనల ప్రకారం మాత్రమే ఆర్థిక సాయం అందుతుందని వెల్లడించడంతో, ముందస్తుగా నిర్మాణం చేపట్టిన లబ్ధిదారుల అర్హతను రద్దు చేశారు. ఇదే కారణంగా అనేకమంది లక్షలు ఖర్చు పెట్టినా పథకం నుంచి తప్పించబడ్డారు.

**- భారీగా పెరిగిన నిర్మాణ సామగ్రి ధరలు**

ప్రస్తుతం మార్కెట్‌లో ఇసుక, సిమెంట్, స్టీల్, ఇటుక ధరలు గణనీయంగా పెరిగాయి. బేస్ మీట్ (అట్టడుగు నిర్మాణం) కోసం మాత్రమే మూడు నుంచి నాలుగు లక్షల రూపాయలు ఖర్చవుతున్నాయని లబ్ధిదారులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న మొదటి విడత లక్ష రూపాయలు పూర్తి ఖర్చును పోగొట్టడం లేదు.

**- కూలీల కొరత మేస్త్రీల చార్జీలు భారీగా**

అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూలీల కొరత తారాస్థాయికి చేరింది. మేస్త్రీలు, కూలీలు తమ డిమాండ్లను పెంచడంతో లబ్ధిదారులు నిర్మాణాన్ని కొనసాగించలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ప్రతీ దశలో ఖర్చులు పెరుగుతున్నాయి.

**- ఉచిత ఇసుక ఇచ్చినా.. అందుబాటులో లేదు**

ప్రభుత్వం ఉచిత ఇసుకను అందిస్తామంటున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం అందుబాటులోకి రాకపోవడం తీవ్ర అసంతృప్తికి కారణమవుతోంది. జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, అధికారులు ఇటీవల జరిగిన సమీక్షా సమావేశాల్లో ఇదే విషయాన్ని స్పష్టం చేశారు.

**- లబ్ధిదారుల విజ్ఞప్తి మళ్లీ పునఃపరిశీలన చేయాలి**

ఇప్పటికే అప్పులు చేసి నిర్మాణాలు ప్రారంభించిన లబ్ధిదారులు, ఇంత తక్కువ బడ్జెట్‌లో ఇల్లు పూర్తిచేయడం సాధ్యం కాదంటున్నారు. అందుకే వారు ప్రభుత్వాన్ని కోరుతోంది. ఇందిరమ్మ హౌసి ంగ్ కోసం మంజూరైన మొత్తం రూ. 5 లక్షలను రూ. 8 లక్షలకు పెంచాలి. ఇసుక, సిమెంట్ ధరలపై నియంత్రణ విధించాలి.కూలీల సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నారు.

**- ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం**

ఇది తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కరించాల్సిన అంశం. పేదలకి ఆశల ఇల్లు అంది ంచాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అర్థాంతరంగా ఆగిపోకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత. నిర్మాణంలో ఉన్న ప్రతి లబ్ధిదారునికి అవసరమైన సహాయం అంది ంచి, పథకం విజయవంతంగా అమలయ్యేలా చూడాల్సిన అవసరం ఉంది.

## గురుకుల పాఠశాలను సందర్శించిన డిఎంహెచ్ఓ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని బోర్నపల్లిలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల ను శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ తన సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వంట గదిని, బాత్ రూమ్ లను, హాస్టల్ పరిసరాలను గమనించారు. వంట చేసే సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. తరువాత ఎలుకలు కొరికిన విద్యార్థులను పరిశీలించారు. హాస్టల్ లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, బాలురకు తగిన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు. పిల్లలను ఎలుకలు, పాముల బారి నుండి కాపాడాలని, హాస్టల్లో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ రాణి కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎలబోతారం పల్లె దవాఖాన వైద్యాధికారిని డాక్టర్ మీనాక్షి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శ్యామ్, సూపర్ వైజర్ పాల్గొన్నారు.

**- వైద్య శిబిరం ఏర్పాటు....**

గురుకుల పాఠశాలలో బాలురను ఎలుకలు కొరికిన సంఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు గురుకుల పాఠశాలలో వైద్య, ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు పలు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ మీనాక్షి, సూపర్ వైజర్ సోమ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలు కాదు.... ఆధారాలు చూపాలి....

**హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మంత్రులపై హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నాడని, బాధ్యత గల ఎమ్మెల్యేగా ఉన్న ఆయన ఆరోపణలు కాకుండా ఆధారాలు చూపాలని హుజురాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం ఆయన ఒక వీడియో ప్రకటనలో మాట్లాడుతూ... మహిళలను అడ్డుపెట్టు కొని ఎమ్మెల్యేగా గెలిచి అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం సిగ్గు చేటని అన్నారు. కౌశిక్ రెడ్డి హద్దులు దాటి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని, హుజురాబాద్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి హైదరాబాద్ అపార్ట్ మెంట్ లో వాచ్ మెన్ పని చేస్తున్నాడని, ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని ,ఈ విషయంపై ఆధారాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు చూపెట్టామని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు బిఆర్ఎస్ నాయకులేనని, కావాలంటే మీ నాయకులను అడిగితే తెలుస్తుందని అన్నారు. తన పేరు కోసం ఇంటివాళ్ళను కూడా ఫోన్ ట్యాపింగ్ లోకి లాగడం కౌశిక్ రెడ్డి నీచ చరిత్రకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని యెడల తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.

## విద్యుత్ షాక్‌కు రైతు బలి

**సూర్య, మంథని రూరల్**



విద్యుత్ షాక్‌కు రైతు బలిఅయి ప్రాణాలు కోల్పోయాడు.ఈ విషాద ఘటన మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో చోటుచేసుకొందిస్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మంథని మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన దండిగా కొమురయ్య(62) తెల్లవారు జామున 6 గంటల సమయంలో పొలం దగ్గరికి వెళ్లిన కొమురయ్య ఇంకా రాకపోవడంతో కొడుకు దిండిగ రవి తన పొలం వద్దకు వెళ్లి చూడగా బోరు వద్ద ఉన్న మోటార్ స్టాటర్ ఎల్టీ వైర్ కరెంట్ షాక్ తగిలి రైతు అక్కడిక్కడే మృతి చెందాడు.ఈ సందర్భంగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ మల్లయ్య,విద్యుత్ శాఖ అధికారులు,అసిస్టెంట్ లైన్మెన్లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరంలో ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను శనివారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, "వర్షాల కారణంగా నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కాలువలు పొంగి రోడ్లపైకి వర్షపు నీరు చేరి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా రోడ్లపై పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాము. ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే ట్రాఫిక్ సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకుని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం," అని తెలిపారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్, కమిషనరేట్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ఓ . వెంకటేష్, కమాండ్ కంట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.



## గంజాయి అమ్ముతున్న వ్యక్తులు అరెస్ట్

**సూర్య మేడిపల్లి /భీమారం**

భీమారం మండల కేంద్రం శివారులో బీహార్ రాష్ట్రానికి చెందిన బలరాం, దిల్ కుష్ అనే అనుమానాస్పద వ్యక్తులు శనివారం రోజు పోలీసులకు కనిపించడంతో వారిని తనిఖీ చేయగా వారి వద్ద 60 గ్రాముల గంజాయి దొరకగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఎవరైనా గంజాయి కొన్న అమ్మిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్

(మొదటి పేజీ తరువాయి)

ఆర్ కృష్ణయ్య లాంటి నేతలకు మంత్రి పదవులు ఇవ్వండి. అప్పుడు మమ్మల్ని ప్రశ్నించండి," అంటూ సవాల్ విసిరారు.ఆనాడు మండల్ కమిషన్ రిపోర్టు వచ్చినప్పుడు కమండల్ రాజకీయం చేసిన బీజేపీ, ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతికి పంపినా ఆమోదించకుండా రాజకీయ ప్రయోజనాలు చూస్తోందని మంత్రి ఆరోపించారు.ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందిన వెంటనే, కోర్టు ఆదేశించిన ప్రకారం సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు జరగేలా బీజేపీ సహకరించాలని డిమాండ్ చేశారు."మా పార్టీలో అన్యాయం జరిగితే మేమే ప్రశ్నిస్తాం. కానీ బీజేపీ చేస్తున్న కుట్రలను బలహీన వర్గాలు ఊరుకోవు," అంటూ స్పష్టం చేశారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తాం

(మొదటి పేజీ తరువాయి)



లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుపేదలయుండి అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని, దరఖాస్తు చేసుకున్న వాళ్లలో రేషన్ కార్డు రాని వాళ్లు మీసేవాలో లేదంటే ప్రజాపాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గత బిఆర్ఎస్ పాలకులు తెలంగాణలో పది సంవత్సరాలు రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ దిశగా కృషి చేస్తుందని, పేద కుటుంబాలు ప్రభుత్వం నుండి మరిన్ని ప్రోత్సాహక పథకాల నుండి లబ్ధి చేకూరనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీఓ పులి మధు సుధన్, డి ఆర్ డి ఓ రఘువరన్, తహసిల్దార్ బి రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ వైస్ చైర్మన్ సురుకంటి సత్తిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఓరు గల శ్రీనివాస్, తాటిపర్తి శోభారాణి, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి పూసాల తిరుపతి, సింగసాని స్వామి, చెట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోపు రెవెన్యూ దరఖాస్తులు పరిష్కరించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 లోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం ఏర్పాటు చేసిన రెవెన్యూ సమావేశంలో అదరపు కలెక్టర్ డి. వేణుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, , రేషన్ కార్డు దరఖాస్తుల సర్వే పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ చాలా నెమ్మదిగా ఉందని కలెక్టర్ తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులు కూడా వెరిఫికేషన్ చేసి పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి అనుమతి రాగానే సదరు దరఖాస్తుల పరిష్కరించేందుకు సిద్దంగా పెట్టుకోవాలని అన్నారు.ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో డిస్పోజ్ చేయాలని, ఇక నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం ఉండాలని, సదరు వివరాలు దరఖాస్తు దారుడికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 15 రోజులు రెవెన్యూ శాఖ అధికారులు చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

ఆదివారం 27 జూలై 2025




### కేజీ టూ పీజీ పాఠశాలలో

# జయశంకర్ విగ్రహ ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ - స్టాట్యూ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుపై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడు



తూ, ప్రభుత్వ పాఠశాలలో ఆచార్య జయశంకర్ చిత్రపటం ఉందని, అవకాశం ఉన్నచోట విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలె క్టర్ తెలిపారు. గంభీర్ రావు పేట మండలం నమాజ్ చెరువు వద్ద ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ విగ్రహ ఏర్పాటు గురించి చర్చించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెరువు ఎఫ్.టి.ఎల్‌లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేనందున జయశంకర్ విగ్రహం ఏర్పాటు కుదరదని కలెక్టర్ తెలిపారు. స్టాట్యూ కమిటీ సభ్యులు అంగీకారం మేరకు గంభీరావు పేట మండలంలో ఉన్న కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, దీనికి సంబంధించి అవసరమైన తదుపరి చర్యలను రోడ్లు భవనాల శాఖ అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వ పాఠశాలలకు దారేది?

**సూర్య, ముస్తాబాద్**

అధికారుల నిర్లక్ష్యానికి చిహ్నంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ పరిసర ప్రాంతాలు మారాయి. వివరాల్లోకి వెళితే... మండలంలోని దళిత వాడలో గల మండల పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీకి వెళ్లే ప్రాంతం, రహదారి రోజు రోజుకి అధ్వానంగా తయారైంది. చిన్నపాటి వర్షానికే ఎంపీపీ ఎస్ పాఠశాల కి వెళ్లే ప్రాంతమంతా బురద మయమై పోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో తుపాను ప్రభావంతో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎంపీపీ ఎస్ స్కూల్‌కి వెళ్లే రహదారి ప్రాంతం పూర్తిగా వర్షపు నీటితో బురదమయమై, గుంతలు



ఏర్పడి పూర్తిగా చిత్తడి చిత్తడిగా మారింది. విద్యార్థులు పాఠశాల లోపలికి వెళ్లాలంటే ఈ బురద మార్గానే వెళ్లాలి. దీనివల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కురుస్తున్న వర్షాలకు ఎంపీపీ ఎస్ స్కూలు ఆవరణ ప్రాంతమంతా జలమయమై దోమలకు నిలయంగా మారిందని, అసలే వర్షాకాలం కావడంతో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ సంభవిస్తున్న ఈ సమయంలో స్కూల్ ప్రాంతమంతా బురదమయం అవటంతో, చుట్టుపక్కల ప్రాంతాల వారికి, పాఠశాలలోని విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో పర్యవేక్షణకు వచ్చిన గత కలెక్టర్ కృష్ణ భాస్కర్ స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించడంతో అభివృద్ధికి నోచుకుంది కానీ ప్రస్తుతం పర్యవేక్షణ లోపంతో స్కూలుకి వెళ్లే రహదారి విద్యార్థులకు శాపంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## స్కై స్కూల్‌లో కార్గిల్ విజయ దివాస్

**- సైనికుల సేవలు చిరస్మరణీయం**

**సూర్య, వేములవాడ**



దేశ సరిహద్దులు దాటిన శత్రు సైన్యాన్ని మట్టుపెట్టి యావత్ భారతావనికి భద్రత కల్పించిన వీర సైనికుల సేవలు చిరస్మరణీయమని విద్యార్థులు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. వేములవాడ పట్టణం సాయినగర్‌లోని స్కై స్కూల్లో కార్గిల్ విజయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కార్గిల్ యుద్ధం అందులో భారత దేశ సైనికులు సాధించిన విజయాన్ని వివరించారు. 1999లో పాకిస్తాన్ కాశ్మీర్ ప్రాంతాన్ని ఆక్రమించడానికి చేసిన కుట్రను తిప్పికొట్టేందుకు భారత సైన్యం దాదాపు 60 రోజులు వీర పోరాటం చేసిందని విద్యార్థులకు వివరించారు. ఇందులో దాదాపు 4,000 మంది పాకిస్తాన్ సైనికులు మట్టి పెట్టిన భారత సైన్యం కొంత మంది సైనికులను కోల్పోయినప్పటికీ జూలై 26న పాకిస్తాన్‌పై విజయం సాధించింది. దీనిని అప్పటి ప్రధాని వాజ్‌పేయి అధికారికంగా వెల్లడించడంతో ప్రతి ఏడాది జులై 26ను కార్గిల్ విద్యార్థి దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. భారత వీర పోరాటాన్ని జిల్లాలోని ప్రజలకు విద్యార్థులు తెలియ పరిచేందుకు సిరిసిల్లలోని కార్గిల్ లేక్ వద్ద యుద్ధ ఏర్పాటు చేశారని దీనిని సందర్శించి దేశంలో సైనికులు చేస్తున్న విరోచిత పోరాటాలను తెలుసుకొని దేశం కోసం పౌరులు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జమున, ఉపాధ్యాయులు మమత, స్రవంతి, అర్చన, దీపిక, అంజలి, శ్రీహేమకళ, చంద్రకళ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి

**- కొలనూర్ సొసైటీ ఎరువుల గోదాం తనిఖీ చేసిన జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, ఏవో సందీప్**

**సూర్య, కోనరావుపేట**

రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేకుండా చూడాలని జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ అధికారులను అదేశించారు. శనివారం కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మండల వ్యవసాయ అధికారి సందీప్‌తో కలిసి అయన తనిఖీ చేశారు. ఎరువుల గోదాం లో స్టాక్, అమ్మకాల రిజిస్టర్లను తనిఖీ



చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రైతుల అవసరాల మేరకు ప్రభుత్వం ఎరువుల సర ఫరా చేపడుతోందని, కృత్రిమ కొర త సృష్టించినా, అధిక ధరలకు అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంప్లెక్స్ ఎరువులు కావలిసిన రైతులు మీకు దగ్గరలోని సొసైటీలలో, ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో తీసుకోవచ్చని తెలిపారు. వ్యాపారు లెవరైనా కాంప్లెక్స్ ఎరువుల ధరలు హెచ్చుతగ్గులు ఆసరా చేసుకొని ఎంఆర్‌పి ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు.

## చిందులేస్తున్న చింతలచెరువు మత్తడి

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని చింతలచెరువు మత్తడి చిందులేస్తోంది. ఎగువన భారీ వర్షాలు కురుస్తున్నందున పాల్వంచ వాగు ఉధృతంగా ప్రవహించి భారీగా వరద నీరు చింతలచెరువులోకి వచ్చి చేరడంతో చెరువు నిండు కుండలా మారి మత్తడి మీద నుండి నీరు ప్రవహిస్తోంది. చెరువు మత్తడి దూకడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవం

**సూర్య, ముస్తాబాద్**



ప్రభుత్వ జూనియర్ కళాశాల ముస్తాబాద్‌లో శనివారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ వి. ఐలయ్యా, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. విద్యార్థులంతా విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని, కళాశాల ఆవరణను ఆహ్లాదకరంగా మార్చాలని పిలుపునిచ్చారు. వివిధ రకాల పూల, పండ్ల చెట్లు నాటినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన సుంకె రవిశంకర్

**సూర్య, బోయినిపల్లి**



మండలం బూరుగుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అతికం లచ్చయ్య అనా రోగ్యానికి గురై కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఆసుపత్రికి వెళ్లి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారు తిరిగి త్వరగా కోల్కొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.

## వర్షానికి కూలిన ఇల్లు

**- తక్షణ సహాయం అందించిన ప్రభుత్వం**

**సూర్య, కోనరావుపేట**



గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన వడ్నాల రామలక్ష్మి ఇల్లు కూలిపోయింది. దీంతో ప్రభుత్వం నుండి మంజూరైన తక్షణ సహాయం రూ. 4500 లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా జిల్లా కార్యదర్శి నందు గౌడ్ లు బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. వర్షాలకు ఇల్లు కూలిపోయే నిస్సహాయ స్థితిలో ఉన్న పేదలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో ప్రభుత్వం ద్వారా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇంట్లో ఎవరు ఉండవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎక్కల దేవి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 27 జూలై 2025



## రైతున్నలు పాములతో జర జాగ్రత్త...

### - లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే

**సూర్య మెట్‌పల్లి**

వర్షాకాలం మొదలైందంటే చాలు సర్పాల బెడద ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఎక్కువగా పాము కాటుకు గురవుతున్నారు. మరోవైపు గ్రామాలకు దూరంగా ఉండే హాస్టల్స్, గురుకులాల్లో విద్యార్థులకు విషపూరిత సర్పాలతో ప్రమాదం పొంచి ఉంది. పాము కాటుకు గురైన బాధితుడికి సకాలంలో చికిత్స అందించకపోతే కొన్నిసార్లు విలువైన ప్రాణాలు గాల్లో కలిసిపోయే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో స్నేక్ బైట్లకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అవి కాటు వేసిన తర్వాత ఏం చేయాలి? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం

**- తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

వ్యవసాయదారులు పంట చేలకు వెళ్తున్నప్పుడు చెప్పులు తప్పనిసరిగా వేసుకోవాలి. రాత్రి పూట, తెల్లవారుజామున పంట పొలాలకు వెళ్లేటప్పుడు టార్చిలైటును వెంట తీసుకెళ్లాలి. గ్రాసం, గడ్డివాములు, చెత్త కుప్పలు, కట్టెలు, దుంగలు, రాళ్ల కుప్పలు లాంటివి ఉన్నచోట పాములు ఎక్కువగా సంచరిస్తుంటాయి. చేతిలో కర్ర పట్టుకుని శబ్దం చేసుకుంటూ, గ్రాసం, గడ్డివాములు, చెత్త కుప్పలు, కట్టెలను కర్రతో కొడుతూ ముందుకెళ్లడం ఉత్తమం. మోటారు స్టార్టర్ డబ్బాల్లోనూ



సర్పాలు సేదతీరుంటాయి. వాటి డోర్లను తీసే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

**- పాముకాటు లక్షణాలు...**

విషసర్పాలు కాటు వేస్తే కోరల గాయం కనిపిస్తుంది.ఆ ప్రాంతంలో నొప్పి ఎక్కువగా ఉంటుంది.విషం క్రమంగా శరీరమంతటా వ్యాపిస్తుంది. నాలుక మందం అవుతుంది.గొంతు కండరాలు బిగుసుకుంటాయి.చొంగ కారడంతో పాటు కళ్లు కనిపించకపోవడం.శరీరం మొద్దుబారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**- తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

పాముకాటుకు గురైన వ్యక్తి ఆందోళన చెందకుండా ఉండాలి. పక్కన ఎవరైన ఉంటే బాధితులకు ధైర్యం చెప్పేందుకు ప్రయత్నించాలి.కాటు వేసిన పైభాగంలో వెంటనే తాడు,గుడ్డ పీలికలతో కొంత శరీరాన్ని రక్తం ఆడకుండా బిగించి కట్టివేయాలి. కాటు వేసిన శరీర భాగంలో పదునైన బ్లేడుతో గాయం చేసి రక్తం కారనివ్వాలి. పాము కాటుకు గురైన వ్యక్తిని నడిపించవద్దు, పరుగు పెట్టించకూడదు. పసర్లు, నాటు మందులు, మాత్రలు అని కాలయాపన చేయకుండా తక్షణమే దగ్గరలోని వైద్యశాలకు తీసుకెళ్లాలి. కాటు వేసిన పాము అంతకు ముందు ఆహారం తీసుకున్నా మరో జీవిని కాటు వేసిన విషం. తీవ్రత తక్కువగా ఉంటుంది.

**- సకాలంలో వైద్యం అందేలా చూడాలి...**

**డాక్టర్ అంజిత్ రెడ్డి మండల వైద్యాధికారి**



పాము కాటుకు గురైన వ్యక్తిని జాప్యం చేయకుండా సకాలంలో సమీప హాస్పిటల్‌కు తీసుకెళ్లి వైద్యం చేయించాలి. పాము కాటుకు సంబంధించి (యాంటీ స్నేక్ వీనం) ఇంజక్షన్లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయి. తొందరగా ఇంజెక్షన్ వేయిస్తే విలువైన ప్రాణాలను కాపాడవచ్చు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు అపాయం ఉంటుంది. మూడనమ్మకాలు నమ్మి సమయం వృధా చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు. వర్షాకాలంలో పాముల బెడద నుంచి రక్షించుకోవడానికి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య పెగడపల్లి**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. సందర్భంగా ఆస్పత్రిలోని ఓపి,ఐపీ సేవలు, ఫ్యాబ్ రికార్డ్స్ మెడికల్ ఫార్మసీ ఫీవర్ రిజిస్టర్ పరిశీలించారు. ఆస్పత్రి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు.డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని, ఆరోగ్య కేంద్ర ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా



ఉండాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, మండల వైద్యాధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**- రైతులకు అవసరమైన యూరియాను మాత్రమే ఇవ్వాలి...**

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గల యూరియా, ఇతర ఎరువుల స్టాక్ వివరాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎరువుల సరఫరా పై యూరియా ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు సరఫరా చేస్తున్నారో పరిశీలించి వారి యొక్క భూమి వివరాలను తనిఖీ చేశారు. ప్రస్తుతం రైతులు వేసిన పంటకు అవసరమైన యూరియాను మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బందిపై,వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల



రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం గత నెల కిందట నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మీ సేవా సర్టిఫికెట్లను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తిచే సర్టిఫికెట్లను ప్రజలకు అందజేయాలన్నారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, తహశీల్దార్ రవీందర్, ఎంపిఓ శ్రీకాంత్, పాక్స్ కార్యదర్శి గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్ యుద్ధంలో అమరులకు నివాళులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్‌పై భారత్ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని కార్గిల్ విజయ్ దివస్‌ను గురువారం జగిత్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించి యుద్ధంలో అమరులైన వారికి నివాళులు అర్పించారు. నాయకులు రాజు, పుప్పాల సత్యనారాయణ కాశీ నాదం మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దివస్ 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దేశం కోసం ప్రాణాలర్పించిన మన సైనికుల త్యాగాలకు నివాళిగా ఈ రోజు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్గిల్ విజయ్ దివస్ అనేది కార్గిల్ సంఘర్షణ సమయంలో మన దేశ సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ధైర్యంగా పోరాడిన మన సాయుధ దళాల ధైర్యసాహసాలు



త్యాగాలను గౌరవించే ముఖ్యమైన సందర్భం. ఈ మహత్తరమైన రోజును భావితరాలకు అందించే విధంగా మనమందరం పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చీట్ల గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశినాధం, జిల్లా ఉపాధ్యక్షులు సింగం గంగాధర్, వేముల పోచమల్లు, వేముల దేవరాజం, బషెట్టి ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, ఎడమల వెంకట్ రెడ్డి, కొత్తకొండ బాలన్న, బండి సత్యనారాయన, బొందుకురీ శ్రీనివాస్, వీరన్న, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ ఎండి శమియుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యసన సామర్థ్యాలు పెంచే విధంగా కృషి చేయాలి

**- జిల్లా విద్యాధికారి రాము**

**సూర్య సారంగాపూర్**



ప్రాథమిక పాఠశాలలో స్థాయిలో విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మానవ విద్యా వనరుల కార్యాలయంలో జరుగుతున్న సారంగాపూర్ పాఠశాలల స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో గ్రంథాలయాల ద్వారా పుస్తకాలు అందించి విద్యార్థులు చదివే విధంగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు పెంచడంతోపాటు హిందీ సబ్జెక్టుపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కిషోర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన ప్రసాద్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎమ్మెస్సార్ సతీమణికి ఘన నివాళులు అర్పించిన జువ్వాడి

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పిసిసి అధ్యక్షుడు,మాజీ మంత్రి మెన్నేని సత్యనారాయణ రావు సతీమణి సుగుణ ఇటీవల మృతిచెందగా శనివారం హైదరాబాదులో నిర్వహించిన ద్వాదశ దినకర్మలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఎమ్మెస్సార్ కుమారుడు రంగారావు వారి కుటుంబ సభ్యులను జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

**సూర్య గొల్లపల్లి**



వ్యవసాయ మార్కెట్ కమిటీ గొల్లపల్లి, ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని ధమన్నపేట్ గ్రామంలో భీమ సంతోష్, చైర్మన్ ఉచిత పశు వైద్య శిబిరంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, పాలక వర్గం సభ్యులు తిరుపతి, కొమురయ్యా, రాజయ్య, శివయ్య, సురేందర్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి ఎ వరలక్ష్మీ  సిబ్బంది పాల్గొన్నారు.ఈ ఉచిత పశు వైద్య శిబిరంలో పశు వైద్య అధికారి రవీందర్, సిబ్బంది, రైతులు వారి యొక్క వివిధ పెంపుడు పశువులను దాదాపు 180 తీసుకువచ్చి వాటికి చికిత్స నిమిత్తం అవసరమైన మందులను, వైద్యుని సూచనలను సలహాలను ఉపయోగించియున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల రేకుర్తి కంటి ఆసుపత్రి  పద్మ శాలి సేవా సంఘం, జగిత్యాల వారి సౌజన్యంతో జగిత్యాల శ్రీ భక్త మార్కండేయ దేవాలయములో ఈ నెల 24 న ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అధ్యక్షులు వడ్లగట్ట శంకర్ మాట్లాడుతు, రేకుర్తి కంటి ఆసుపత్రి నుండి అనుభవజ్ఞులు అయిన డాక్టర్లు వచ్చి దాదాపు 100 మంది కంటి చూపు సరిగా లేని వారికి కంటి శుక్లాలు ఉన్న వారి పరీక్షించితే అందులో 35 మందికి కంటి శుక్లాలు ఉన్నట్టు గుర్తించడం జరిగింది. వారిని కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి వీరితో పాటు వీరి సహాయకులకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఉచిత భోజన సౌకర్యం కల్పించి రేకుర్తి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించి మళ్లీ జగిత్యాల్‌కు తీసుకురావడం జరిగింది అని తెలిపారు, మున్ముందు పెట్ట బోయే ఉచిత నేత్ర వైద్య శిభిరమును అందరు ఉపయోగించు కోవాలని కోరారు. యిట్టి కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల్ల శ్రీహరి, చార్టర్ అధ్యక్షులు శ్రీరాముల సుదర్శన్, తాటిపాముల వినోద్ కుమార్, ప్రోగ్రాం చేర్ పర్సన్స్ వడ్ల గట్ట గోపి, దొపటి దేవదాసు, ముల్లె రాజ్ కుమార్, పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
ఆదివారం 27 జూలై 2025



# వేతనాలు లేక మూడు నెలలు...!

## - అర్ధరాత్రుల వరకు పనిచేస్తున్నాం - వేతనం రూ 22,750 చెల్లించాలి - మా గోడు పట్టించుకోండి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పంచాయితీ కార్యాలయంలో పనుల వివరాలను ఏ ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేస్తూ, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాల నమోదుతో పాటు ఆయా పనులను నిర్వహించే ఈ-పంచాయతీ ఆపరేటర్లకు మూడు నెలలుగా జీతాలు లేవు. దీంతో తమ కుటుంబ పోషణ భారంగా మారుతుందని వారు వాపోతున్నారు. ఇప్పటికే ఒక రోజు సమ్మె నిర్వహించారు. హైదరాబాద్‌లో కమిషనర్‌కు విజ్ఞాపన పత్రం సమర్పించారు. మరోవైపు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సమ్మె చేపడితే పరిస్థితి అగమ్యగోచరంగా మారే పరిస్థితి లేకపోలేదు.

**- జిల్లాలో 39 మంది ఆపరేటర్లు**

జిల్లాలోని 13 మండలాల్లో 39 మంది ఆపరేటర్లు పనిచేస్తున్నారు. వీరి విధులు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను ఆన్లైన్ చేయడం, ట్రేడ్ లైసెన్స్, ఎన్నికల వివరాల నమోదు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాల నమోదు, తప్పు ఒప్పుల సవరణ, ప్రజాపాలన, పింఛన్ లబ్ధిదారుల వివరాలు, కార్యాలయం పనులు, తదితర వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాల్సి ఉంటుంది. వీరు సమ్మెకు దిగితే పాలన వ్యవస్థతో పాటు కార్యాలయం పనులు, ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి ఉండదు. మరోవైపు కొన్ని సందర్భాల్లో అర్ధరాత్రుల వరకు వివరాలను నమోదు చేయాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. అయినా సకాలంలో జీతాలు అందకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో సమ్మెకు దిగాల్సిన పరిస్థితులు తప్పవంటున్నారు.

**- రూ 22,750 వేతనం చెల్లించాలి**

తెలంగాణ పంచాయితీ రాజు శాఖలో పనిచేస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్లకు గత నాలుగు సంవత్సరాల నుండి నెలసరి వేతనము రూ 22,750 చెల్లిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ వేతనాలు చెల్లించే క్రమంలో నెలసరి వేతనము రూ 19,500 మాత్రమే చెల్లించడం జరిగిందని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంచాయతీ ఆపరేటర్లకు గత నాలుగేళ్లుగా పొందుతున్న నెలసరి వేతనం రూ 22,750 యధావిధిగా చెల్లిస్తూ గత వేతనంలో తగ్గించిన డబ్బులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కనీస వేతనం రూ 22,750 సకాలంలో చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల మాదిరిగా ఖాతాలలో నేరుగా వేతనం జమ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**- సమస్యలు పరిష్కరించాలి**


**సంపత్ ఆపరేటర్ కాల్వ శ్రీరాంపూర్**



సమయంతో సంబంధం లేకుండా విధులు నిర్వర్తిస్తున్నాం. అయినా సకాలంలో వేతనాలు అందడం లేదు. కొన్ని సందర్భాల్లో తీవ్రమైన పని భారంతో కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వస్తోంది. అనారోగ్య సమస్యలు వస్తు న్నాయి. ఇంతటి ఒత్తిడితో పనులు చేస్తున్నా సకాలంలో జీతాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోంది. ఏదైనా అనారోగ్య సమస్యలతో మరణించినా ఎటువంటి ఆర్థిక ప్రయోజనాలు లేవు. ప్రతినెలా సకాలంలో రూ. 22,750ల వేతనాలు చెల్లించాలి.

## ఆదర్శ పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల ఆదర్శ పాఠశాలలో శనివారం హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానాచార్యులు తెలిపారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉత్సవ ఫలితంగా నిర్వహించబడ్డాయని విద్యార్థుల్లో నాయకత్వం నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థి ఎన్నికలు నైతికత నాయకత్వం బాధ్యత వంటి విలువలను నేర్పించే గొప్ప అవకాశం అయిందని ఇది వారి భవిష్యత్ ను దోహదం చేస్తుందన్నారు.విద్యార్థులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నట్లు తెలిపారు. ఈనెల 29న



విజేతల పేర్లు అధికారికంగా ప్రకటించబడతాయని ప్రధానాచార్యులు పోచయ్య తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థి ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

## బచ్చన్ పాఠశాలలో ఘనంగాకార్గిల్ విజయ్ దివస్ వేడుకలు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా 8వ కాలనీ లోని బచ్చన్ పాఠశాల లో సంబురంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సుధారాణి చిన్నారులతో కలిసి భారత సాయుధ దళాల ధైర్యాన్ని, సాహసాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. దేశ రక్షణలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులర్పించి సెల్యూట్ చేశారు.ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ, "1999లో కార్గిల్ యుద్ధంలో భారత్ పాకిస్తాన్ పై సాధించిన ఘనవిజయం రజత జయంతిగా గుర్తుండిపోతుంది. ప్రతి సంవత్సరం జూలై 26న మనం కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటూ, దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు కృతజ్ఞత తెలియజేస్తాం. కార్యక్రమంలో పాఠశాల సిబ్బందిలో నసీమా బేగం, కావ్య, శ్వేత, ప్రవంతి, మమత, శృతి, వసీమా, సంధ్య, శైలజ, లత, అనూష, హారిక, మాధవి, పీఈటీ అశోక్ పాల్గొని బాలలకు దేశభక్తి గాథలను పరిచయం చేశారు.

## పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌజ్

**సూర్య ఓదెల**

పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో శనివారం రోజు ఓపెన్ హౌజ్ నిర్వహించారు. ఎస్ఐ డి. రమేష్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, స్టేషన్‌లో ఉపయోగించే ఆయుధాలు, విధులు, షీ టీమ్స్, గంజాయి వలన అనర్ధాలపై, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ విద్యార్థులకు పోలీస్‌స్టేషన్ నిర్వహణ, నేరాలు నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు, దొంగతనాల్లో శిక్షలు, శాంతి భద్రతలు పరిరక్షణపై పోలీసుల విధులు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్క్ సిస్టమ్, పోలీస్ కంట్రోల్ రూమ్ పరికరాలు, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్‌లు, ఆయుధాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసకావడం వల్ల జీవితాలు నాశనమై పోతాయని, మత్తు పదార్థాల జోలికి పోవద్దని, వాటి వల్ల కలిగే నష్టం గురించి వివరించారు.

## పాఠశాలకు నిత్యావసర సరుకులు అందజేత

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలో గల రాజాపూర్ పాఠశాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి గడ్డి సతీష్ కావ్య దంపతులు పెళ్లి రోజు సందర్భంగా మధ్యాహ్న భోజన వారికి నిత్యావసర సరుకులను విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి శనివారం అందజేశారు. అలాగే 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు హిందీ పుస్తకాలను 6000 రూపాయల విలువ చేసే అందజేయడం జరిగింది. తమ సొంత ఊరి పాఠశాలకు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, ఉపాధ్యాయులు సమత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం, బియ్యం అందజేసిన సుందరం ఫౌండేషన్

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రం చెందిన ఉమ్మాళ్ళ ఓదెలు కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు బియ్యాన్ని సుందరం ఫౌండేషన్ ద్వారా మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి అందజేశారు. ఓదెలు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.1500 నగదుతో పాటు బియ్యం బస్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, చంద్రశేఖర్, కుక్క వరప్రసాద్, నరికే మల్లేష్, కోరే బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్వి రాష్ట్రస్థాయి సదస్సుకు

## భారీగా తరలి వెళ్లిన నాయకులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



బిఆర్ఎస్‌వి తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యార్థి సదస్సును శనివారం హైదరాబాద్ ఉప్పల్ లోని మల్లాపూర్ విఎన్ ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించగా పెద్దపల్లి నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు కొయ్యడ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో సదస్సులో పాల్గొనేందుకు నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ రాష్ట్రస్థాయి సదస్సులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగిన నష్టాన్ని, నీటి వనరులను కుల్లగొడుతున్న తీరును వివరించినట్లు సతీష్ గౌడ్ తెలిపారు. సదస్సులో శిక్షణ పొందిన నేతలు జిల్లాలో సదస్సులు నిర్వహించి బనకచర్లతో తెలంగాణకు జరిగే నష్టాన్ని వివరిస్తారని ఆయన అన్నారు. నాయకులు లవన్ కుమార్ నూనెటి కుమార్ యాదవ్, మ్యాదగోని శ్రీకాంత్, కాశి పక్క వాసు గుండేటి మహేందర్ బాలసాని నరేష్ గౌడ్ ముత్యం లక్ష్మణ్ గౌడ్, శ్రీకాంత్ రవి అరుణ్ మణికంఠ హేమంత్ తదితరులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వేను వేగవంతం చేయండి

**- మంథని డి.ఎల్.పి.ఓ కొమ్మెర సతీష్**

**సూర్య సెంటినరీ కాలనీ**



ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వేను వేగవంతం చేయాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కోరారు. ఈ మేరకు శనివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో సర్వే పనులను ఆయన పరిశీలించారు. ఆదివారం సాయంత్రం లోగా ఈ సర్వేను పూర్తి చేసి నివేదిక అందించాలని ఆయన సెక్రటరీని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ ఉన్నారు.

## తాటి ముంజలతో జామ్ తయారీ సెంటర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తాటి ముంజలతో జామ్ తయారీ సెంటర్ ఏర్పాటుకు కార్యాచరణ తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం NIFTEM ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాటి ముంజలతో జామ్ తయారీ సెంటర్ మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్ని ఈత, తాటి చెట్లు ఉన్నాయి, దిగుబడి ఎంత అవుతుంది, జామ్ తయారీ సెంటర్ ఏర్పాటు వల్ల గీత కార్మికులకు ఎటువంటి లాభం కల్గుతుందో స్పష్టంగా అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 100 లీటర్ల తయారీ సెంటర్ లను 6 నెలల పాటు నడపాలని అన్నారు. ఈత చెట్లు అధికంగా ఉన్న ప్రాంతంలో సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, ఎల్.డి.ఎం. వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ ఎగ్జామ్ సెంటర్

**- తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ వేణు**

**సూర్య సెంటినరీ కాలనీ**



సెంటినరీకాలనీ జేఎన్టీయూ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ ఎగ్జామ్ సెంటర్ ఏర్పాటు చేశారు. శనివారం పెద్దపల్లి రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వేణు ఎగ్జామ్స్ సెంటర్‌ను ముందస్తుగా తనిఖీ చేశారు. ఆదివారం రోజున లైసెన్స్ సర్వేయర్ల ఎగ్జామ్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వేణు కళాశాలలోని సౌకర్యాలను తనిఖీ చేశారు. ఆయన వెంట మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి కాసబోయిన సురేష్, రామగిరి తహశీల్దార్ పి సుమన్, డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంభట్ల మానస, ఆర్.ఐలు కే.మహేష్, గద్దం రవిశంకర్, సర్వేయర్లు నాగండ్ల.అనిల్ రాధిక, రామగిరి సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి అవగాహన రేపటి సమాజానికి భద్రత

## - ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

**సూర్య, జగిత్యాల**

ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ, గంజాయి వల్ల కలిగే అనర్థాల గురించి నేటి విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి సమాజానికి భద్రత కల్పిస్తారని జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు.విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ప్రారంభించిన "పోలీస్ పాఠశాల కార్యక్రమం" ట్రాఫిక్ ఎస్.ఐ ఆద్వర్యంలో గౌతమ్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్.ఐ మాట్లాడుతూ పిల్లలకు సమాజం లో జరిగే సామాజిక అంశాలపై సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుంది అనే ఉద్దేశంతో పోలీస్ పాఠశాల కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు



ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు,రోడ్డుపై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు,సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కార్, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలు,హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత,రోడ్లపై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించడం జరిగినది. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. ప్రస్తుతం డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్, సైబర్ స్లేవరీ, సైబర్ స్టే కింగ్, ఏపీకే ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను ఎక్కువ వాడుతున్నారు వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. విద్యార్థులు తమ దృష్టి కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. ఈ యొక్క కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టు పక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుంధతి, ట్రాఫిక్ సిబ్బంది సంతోష్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడికి తల్లిదండ్రులకు సన్మానం


**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోతుల చంద్రయ్య-ఇందిర దంపతులు కూలీ పనులు చేస్తూ తమ ముగ్గురు సంతానాన్ని తమలాగ కష్టపడకుండా మంచి ప్రయోజకులుగా చేయాలనే ఉద్దేశంతో కష్టపడి చదివించగా తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకున్న ముగ్గురు పిల్లలు తల్లిదండ్రుల కష్టాన్ని వృధా చేయకుండా నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదివి కొంతకాలం క్రితం కూతురు, కొడుకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా మరో కుమారుడు అజయ్ కూడా ఇటీవల నిర్వహించిన సిఆర్పీఎఫ్ ఉద్యోగ నియామకాల్లో అసిస్టెంట్ కమాండెంట్ లో ఉద్యోగం సాధించారు. శనివారం రెడ్డిపల్లి తాజా, మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య తల్లిదండ్రులను, అజయ్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ యువత వీరిని ఆదర్శంగా తీసుకుని ఉద్యోగాలు సాధించాలని కోరారు. మాజీ సర్పంచ్ వెంట బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఇట్టవేన రాజయ్య, ఎలబాక రాజయ్య, సతీష్, కటుకోజుల సంపత్లు ఉన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య, ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యక్షతన మండల న్యాయ సేవాదికార సంస్థ సౌజన్యంతో నేడు జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు మెట్పల్లి సీనియర్ సివిల్ జడ్జీ నాగేశ్వర్ రావ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా జడ్జీ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు చట్టాలపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండి ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతతో మెలిగి హక్కులు అనుభవిస్తూనే బాధ్యతలను కూడా నిర్వర్తించాలని చెబుతూ వివిధ రకాల చట్టలగురించి విద్యార్థులకు వివరంగా విశదీకరించారు.ముఖ్యంగా యువత గంజాయి లాంటి మత్తు పదార్తాల జోలికి వెళ్లకుండా చక్కగా చదువుకొని జీవితంలో పైకి రావాలని సూచించారు.బెట్టింగ్ ఆప్,ఆన్లైన్ మోసాలు,సైబర్క్రైమ్ తదితర నేరాల గురించి విద్యార్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్, పోలీస్ అధికారి అనిల్ కుమార్,పి.పి ఆనంద్ గౌడ్, న్యాయవాదులు దయాకర్ వర్మ, రాందాస్,మన్నే గంగాధర్,మగ్గిడి వెంకట నర్సయ్య,కోటగిరి వెంకటస్వామి, వడ్డెపల్లి శ్రీనివాస్, గడ్డం ప్రశాంత్ రెడ్డి, రాజేందర్ రావ్, వొజ్జెల శ్రీనివాస్,రాంపెల్లి జగన్, శేఖర్, శ్రీధర్ రెడ్డి,రాజశేఖర్, సుధాకర్, శంకర్,అజయ్ రెడ్డి,రాజేందర్ పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు వీణవంక మండల కేంద్రంలో నిరసన తెలుపుతూ దిష్టి బొమ్మ తగలబెట్టి బేషరత్ గా సిఎం కి క్షమాపణలు తెలపాలని హెచ్చరించారు. అనంతరం నాయకులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆధారాలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి పై వెంటనే కేసు ఫైల్ చేయాలని, వీణవంక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, వెంటనే కేసు బుక్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచులు గంగాడి తిరుపతి రెడ్డి, మ్యాక వీరయ్య, పంజాల సతీష్, మార్కెట్ డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి, మాదాసు సునీల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతరవేన సతీష్, ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి, వోరెం అఖిల్, అందె కుమార్, బావు రాకేష్, మ్యాడగొని శ్రీనివాస్, ఆవాల రామకృష్ణ, చేపూరి రాజు, కొండల్, మోటం శ్రీనివాస్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే బురద నీరు చిల్లాల్సిందేనా...?

### - నగునూరు బ్రిడ్జిపై ప్రయాణికుల ఇక్కట్లు

**సూర్య, కరీంనగర్**



వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న నగునూరు బ్రిడ్జిపై మేట వేసిన మట్టిని తొలగించక పోవడంతో వాటర్ హోల్స్ మూసుకుపోయి తేలికపాటి వర్షానికే నీటితో నిండిపోతుంది.నిత్యం రద్దీగా ఉండే మార్గం కావడం వాహనాలు వేగంగా వెళ్లడం వల్ల ప్రయాణికులు, వాహనదారులపై బురద నీరు చిల్లి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.గత నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ఈ సమస్య మరింత అధికమైంది. ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమై మట్టిని తొలగించి నీరు హోల్స్ ద్వారా క్రిందికి వెళ్ళే విధంగా చేసి ఇక్కట్లు తొలిగేలా చేయాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## ఐఓఆర్ఏ సంస్థ ద్వారా 30 ఏళ్ళు మొక్కలు లీజు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఐఓఆర్ఏ సంస్థ ద్వారా కార్బన్ కాండిట్ కింద 30 ఏళ్ళు మొక్కలు లీజు తీసుకోవడం జరుగుతుందని ఎంపిడివో బద్రి శైలజ రాణి అన్నారు. శనివారం రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. మొక్కలకు జియో ట్యాగింగ్ చేస్తారని తెలిపారు. ఆక్సిజన్ ఆ మొక్క ఎంత రిలీజ్ చేస్తే గ్రామపంచాయతీకి నిధులు సమకూరుస్తున్నదన్నారు. అందరి సహకారంతోనే ఈ లీజ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. హరిత సౌభాగ్యం కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో నాటిన అన్ని మొక్కలకు జియో టాగింగ్ చేయించి, లీజుకు అప్పగించడం పై తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఏపీవో వరకాల మౌనిక, సెక్రటరీ భూక్యా ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ

**సూర్య, మల్యాల**



పల్లె పల్లెకు కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పోతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి, శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి, నులుగొండ సురేష్, కోరే గంగయ్య, రాజిరెడ్డి, బండి రవి గౌడ్, శేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతిగా బీసీ మహా నాయకుడిని నియమించాలి

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం

**సూర్య, గొల్లపల్లి**



భారత దేశ ఉపరాష్ట్రపతిగా బీసీ మహా నాయకుడిని నియమించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం అన్నారు. భారత దేశ వ్యాప్తంగా దాదాపుగా 90 కోట్ల జనాభా కలిగి ఉన్న బీసీలకు ఉపరాష్ట్రపతిగా అవకాశం ఇవ్వాలని కోరారు. తప్పనిసరిగా ఒక్క బ్రహ్మాండమైన బీసీ నాయకునికే ఉపరాష్ట్రపతిగా అవకాశం ఇస్తారని బీసీ సమాజం ఎదురుచూస్తుంది కేంద్రంలో ఉన్న ప్రభుత్వం సమసమాజ ముకోసం పరితపిస్తుంది నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయిన తర్వాతనే అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం యొక్క ఖ్యాతిని ఔన్నత్యాన్ని చాటిన మహా వ్యక్తి అలాంటి మహా వ్యక్తి ఆలోచనలో వెనుకబడిన బడుగు బలహీన దళిత వర్గాలకు మేలు చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం. మా బీసీ సమాజం మేలు కోసం పరితపిస్తున్న నరేంద్ర మోడీకి ఒక అద్భుతమైన నిర్ణయం తీసుకునే అవకాశం మీ ముందు ఉందని ఆ నిర్ణయం 90 కోట్ల జనాభా కలిగిన బీసీలకు సంతోషకరమైనదిగా ఉండాలని కోరుకుంటున్నాం అన్నారు.

## భరతమాత సిగలో ఎర్రని గులాబీలై వికసించిన అమరలు

**సూర్య,రాయికల్**

భరతమాత తలపై మెరిసే మంచు కిరీటం కాశ్మీర్, కాశ్మీర్ కోసం కయ్యానికి కాలు దువ్విన పాకిస్తాన్ ను ఓడించి భరతమాత సిగలో ఎర్రని గులాబీలై వికసించిన అమర జవానులకు నివాళులు అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు. శనివారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వీర సైనికులకు పట్టణంలోని భరతమాత చౌక్ వద్ద రాత్రి కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు.అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,కోశాధికారి బెక్కం తిరుపతి,ఉపాధ్యక్షులు వాసం స్వామి,క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్,కాటి పెల్లి రామ్ రెడ్డి,కొయ్యేడి మహిపాల్,వాసం ప్రసాద్, కళ్యాణ్, వెంకట్ రెడ్డి, సుదవేణి మురళి గౌడ్, ఆడెపు రాంప్రసాద్, బొమ్మ కంటి నవీన్, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# 10సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్

## - ప్రజాపాలన ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు
## - ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని మహిళలకు పిలుపు
## - చిగురుమామిడిలో రాష్ట్ర రవాణా,బిసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలో శనివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వక రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చిన వెంటనే రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. చిగురు మామిడి మండల పరిషత్ కార్యలయఅవరణంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ల్లును మహాలక్ష్మి ఫాంక్షన్ హాల్లో రేషన్ కార్డులను, కళ్యాణ లక్ష్మి చెక్కులను, సీఎం సహాయనిధి చెక్కులను, స్టీల్ బ్యాంకు సామాగ్రి,





కాటమయ్య రక్షణ కవచాల కీట్లను మంత్రి పొన్నం ప్రభాకర్,ఐడిషినల్ కలెక్టర్లు ఆశ్వీని తానాజీ, లక్ష్మీ కిరణ్ లతో కలిసి లబ్ధిదారులకు పంపీణి చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడు తూ మండలం లో 1727కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, కోత్తగా 3988మందివి రేషన్ కార్డుల్లో పేర్లనునమోదు చేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 122 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తేబందులో కేవలం 4వందల మంది మాత్రమే నిర్మాణాలు చేపడు తున్నట్లు చెప్పారు.ఇందిరమ్మఇల్లు లబ్ధిచారులకు ఆరిక ఇబ్బందులు ఉంటే మహిళ సంఘాల నుండి లక్ష రూపాయాలు వరకు రుణం ఇస్తున్న ట్లు చెప్పారు. వడ్డిలేని రణాలు కోటి 26లక్షల 63వేల చెక్కులు అందిస్తున్నట్లు చెప్పారు. 50మందికి కాటమయ్య రక్షణ కవచాలను అందిం చారు. మండలం లోని 46 హెూటళ్లకు వండ చోప్పున గ్లాసులను అందిం చారు. ప్రతి శుభకార్యాలయాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని స్టీల్ బ్యాంకు పంపీణీ చేస్తున్నట్లు చెప్పారు.అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలం లోనే ప్రజలు ఉహించినడాని కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ చేస్తుందన్నారు. ఆనం తరం చిగురుమామిడి మండలం లోని రెకొండలో వనమహెూత్సవం లో బాగంగా ఈత, తాటి మొక్కలను నాటారు. 97లక్షల రూపాయాలతో రెకోండనుండి బండారుపల్లే వరకు నిర్మించే బిటి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కొండాపూర్లో ఓ పేన్జీమ్మ మంత్రి శంకుస్థాపన చేసి త్వరితగిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ ఆర్డీవో కె మహేశ్వర్,మార్కేట్ కమిటి చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీటీసీగీకురు రవీందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణి

**సూర్య గంగాధర**

గంగాధర మండలం గట్టు భూత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఆధ్వ ర్యంలో నోటు బుక్స్, పెన్నులు పంపిణి చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ పాత కిరణ్ కుమార్ తెలిపారు. లయన్ శ్రీ వుమ్మెంతుల శ్రీనివాస్ రెడ్డి, లయన్ శ్రీ మావురం ప్రవీణ్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ శ్రీ కంక ణాల విజేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య ప్రకాష్, కంకణాల మల్లారెడ్డి, బొడ్డు మల్లేశం,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పాస్ పోర్ట్ పోయినది

నా యొక్క పాస్ పోర్ట్ నం N4230966 కలది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామం నుండి జగిత్యాల వస్తుండగా మార్గమధ్యంలో పాస్ పోర్ట్ పోయినది దొరికిన వారు ఈ నెంబర్ కి కాల్ చేసి అప్పగించగలరు.తూడి సతీష్ S/O తూడి రవి, M/O కొమురవ్వ H NO: 3-62 గ్రామం: నల్లగొండ, పోస్ట్ తిప్ప య్యపల్లి, మండలం: కొడిమ్యాల, జిల్లా: జగిత్యాల పిన్ కోడ్ 505501 తెలంగాణ.

**ఫోన్ నెం 9121420114**

## CHANGE OF NAME

No.2624859F SEP CHINTALA VENKATESH Resident of Vill Stambampalli Mandal Dharmapuri District Karimnagar State Telangana -pin code 505526 have changed daughter name from Chintala saavdi to chintala mahira vide affidavit dt 25-07-2025.

## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**సూర్య, వీణవంక**



కరీంనగర్ పార్లమెంట్ హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా 20 వేల సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టడం జరిగింది. వీణవంక మండలం కేంద్రంలో శనివారం సైకిల్ పంపిణి కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ప్రారంభించారు. అలాగే ఇతర తరగతి విద్యార్థులకు 'మోదీ కిట్స్' పేరుతో బ్యాగ్, ఒక వాటర్ బాటిల్, పుస్తకాలు అందివ్వాలని నిర్ణయించాడని, పేదరికం వల్ల చదువుకు దూరమయ్యే వేల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఈ ప్రయత్నాలు భరోసానిస్తాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శోభారాణి, వీణవంక హెచ్ఎం అశోక్ రెడ్డి, పుప్పాల రఘు, గొట్టుముక్కల సంపత్ రావు, మడుగురి సమ్మిరెడ్డి, దాట్ల వీరాస్వామి, దామోదర్, బూతు అధ్యక్షులు మోటం శ్రీనివాస్, దాసారపు అశోక్,సంతోష్,యాదగిరి,రాకేష్, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

# వివేకానంద ఎన్సిసి ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ దివస్

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక వివేకనంద డిగ్రీ, పి.జి కళాశాలలోని 9(T) బెటాలియన్ ఎన్సిసి విభాగం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత సైనికులు తమ ధైర్యాన్ని, త్యాగాన్ని, దేశభక్తిని,చాటుతూ ప్రతి ఒక్క భారతీయుడు గర్వపడేలాగా మనకు ఎన్నో విజయాలను అందిస్తున్నారు. వీర జవాన్లను ఆదర్శంగా తీసుకొని దేశసేవ కై ఎన్సిసి క్యాడేట్స్ అందరూ ముందుండాలి అని తెలియజేశారు. ఎన్సిసి విభాగ అధికారిని కెప్టెన్ కన్నెగంటి కిరణ్ జ్యోతి మాట్లాడుతూ కార్గిల్ యుద్ధం భారత యువతకు స్ఫూర్తిదాయకమైన ఘట్టం, దేశానికి సేవ చేయాలనే తపన ప్రతి కేడేట్ కి ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో నాయభ్ సుబేదార్ మనోజ్ కుమార్, హవల్దార్ శివకుమార్ లను ఘనంగా శాలువా, మెమెంటోలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ఏ ఓ బండి శ్రవణ్ కుమార్,ఏసిఒ బండి సంపత్ కుమార్ ఎన్సిసి అధికారిని కెప్టెన్ కిరణ్ జ్యోతి, వివిధ విభాగ అధికారులు, అధ్యాపక బృందం, ఎన్సిసి క్యాడేట్స్, స్విద్యార్థులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి కార్పస్ ఫండ్ చెక్కు అందజేసిన సిపి

**సూర్య కరీంనగర్**



చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వ హిస్తూ గత డిసెంబర్ నెలలో అనారోగ్య కార ణంగా మృతి చెందిన కానిస్టేబుల్ ఎన్ శ్రీధర్ (49) కుటుంబానికి కార్పస్ ఫండ్ చెక్కును శనివారంనాడు అతని భార్య దమయంతి కి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ఆలం అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సుల్తానా ఉన్నారు.

# కోరా జాన్సన్ ఎ.ఎన్.సి. పాటశాలల్లో కార్గిల్ దివస్ వేడుకలు

**సూర్య కరీంనగర్**




కోరా జాన్సన్ పాటశాలల్లో కార్గిల్ దినోత్సవంను శనివారం రోజు నిర్వహించడం జరిగింది.ఇందులో పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి,డైరెక్టర్లు వరప్రసాద్,రాంరెడ్డి,సింహాచలం హరికృష్ణ,వంగల సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా చిన్నారులు 1999 జూలై 26న జరిగిన కార్గిల్ యుద్ధాన్ని తలపించే నృత్యాలు, పాటలు,స్కిట్స్ ప్రదర్శించి ధేశం కోసం పోరాడిన మిలటరీ దళానికి సెల్యూట్ తెలియచేసారు.తధుపరి పాటశాల ఛైర్మన్ మహిపాల్ రెడ్డి మరియు డైరెక్టర్లు విద్యార్థులు చేసిన సైన్యం వందనానికి, దేశభక్తిని తెలియచేసే నృత్యాలకి ముగ్ధులయ్యామని పెర్కొన్నారు. కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సైనికులకి వీరమరణం చెంధిన జవానులకి మా పాటశాల యజమాన్యం ఉపాధ్యాయులు,విద్యార్థులు ఈ విధంగా నృత్యలతో పాటలతో దేశభక్తి గేయాలతో అంజలి ఘటించారని యజమాన్యం ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి నూతన హెల్మెట్లను అందజేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి నూతన హెల్మెట్లను అందజేస్తూ, శనివారంనాడు ప్రత్యేక కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ పాల్గొని, ట్రాఫిక్ సిబ్బందికి స్వయంగా నూతన హెల్మెట్లను అందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ "సిబ్బంది భద్రత కాపాడడమే కాదు, వారు విధుల్లో మరింత చురుకుగా, సమర్థవంతంగా పనిచేయగలిగేలా అవసరమైన సదుపాయాలు, ఎక్విప్మెంట్ కల్పించడం ప్రధాన బాధ్యత అన్నారు. హెల్మెట్ లాంటి రక్షణ కవచాలు ట్రాఫిక్ సిబ్బందికి వారి విధుల్లో భద్రతను కల్పిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి, ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్, ఇతర ఉన్నతాధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి కబడ్డి పోటీలకు ఎంపికైన హుజురాబాద్ క్రీడాకారులు

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల ఆర్మూర్లో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి హుజురాబాద్కు చెందిన కాశిరెడ్డి గౌతమ్, మేకల ప్రభాత్, విష్ణు వర్ధన్, వేల్పుల రమ్య అనే క్రీడాకారులు జాతీయ స్థాయి కబడ్డి పోటీలకు ఎంపిక య్యారు. ఈనెల 13వ తేదిన ఆర్మూర్లో తెలంగాణ హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డి క్రీడోత్సవాలు జరగగా అందులో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచడంతో వీరిని జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. ఈనెల 25, 26, 27, 28 తేదిలలో చంఢీగర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో ముగ్గురు క్రీడాకారులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రెసిడెంట్ సొల్లు సారయ్య తెలిపారు. కాగా వీరి ఎంపిక పట్ల అసోసియేషన్ సెక్రెటరి బి. తిరుపతి గౌడ్, జాయింట్ సెక్రెటరి అంజయ్య, పలువురు క్రీడాకారులు అభినందించారు.

# ఆసక్తికరంగా మారిన కబ్జా స్థలం కహానీ

**- వాగు వెంబడి బఫర్ జోన్ లో కోట్ల విలువైన స్థలం కబ్జా - చర్యలకు వెనుకంజ వేస్తున్న అధికారులు**

**- వారి తీరు పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రజలు - కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడని అధికారులపై సర్వత్రా విమర్శలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలో వాగు వెంబడి బఫర్ జోన్ పరిధిలో ఉన్న భూములను అక్రమార్కులు కబ్జాకు పాల్పడితే వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత శాఖల అధికారులు ఆ స్థలం స్వాదీనం చేసుకోవడంలో జాప్యం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బఫర్ జోన్ లో నిర్మాణాలను అధికారులు పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని, దీని పర్యవసానం భవిష్యత్ తరాలు అనుభవించవలసి వస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఎల్ జి గార్డెన్ నుండి నర్సింగాపూర్ వెళ్లే దారిలో ఐటిఐ కళాశాల పక్కన వాగు వంతెనను ఆనుకొని కొందరు అక్రమార్కులు సుమారు 15 గుంటల స్థలాన్ని చదును చేసి విక్రయించడానికి చూస్తున్నారని, ఇందులో కొంత భూమి బఫర్ జోన్ పరిధిలో ఉందని ప్రచారం జరుగుతుంది. అయితే ఈ స్థలం ఇటీవల నీటి పారుదల, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి రిపోర్ట్ తయారు చేసినట్టు తెలిసింది. 2014 సంవత్సరంలో అప్పటి రెవెన్యూ అధికారులు అమ్యామ్యాలకు ప్రాముఖ్యత ఇచ్చి బఫర్ జోన్ లోని సర్వే నంబర్లకు బై నంబర్లు కేటాయించి రికార్డులు తయారు చేసి ఇచ్చారని, దీని ఆదారంగా ప్రస్తుతం భూమి విక్రయించాలని చూసేవారు అప్పట్లో కొనుగోలు చేశారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఒకవేళ పట్టా భూమి అయి ఉంటే యజమానులు పాస్ బుక్ కలిగి ఉండేవారని, ప్రస్తుతం పాస్ బుక్ లేకపోవడంతో ఆ స్థలం బఫర్ జోన్ ప్రాంతమే అని నిర్ధారించడానికి ఎలాంటి సర్వేలు అవసరం ఉండకపోవచ్చని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాని ప్రస్తుతం కొందరు వ్యక్తులు ఈ స్థలానికి పాస్ బుక్ సృష్టించడం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్టు సమాచారం. అయితే అధికారులు వివాదాస్పదమైన ఈ భూమి పట్ల ఆచి తూచి వ్యవహరిస్తూ పాస్ బుక్ జారీకి ససేమిరా అంటున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో ఈ భూమి వ్యవహారం ప్రస్తుతం జిల్లాలో ఆసక్తికరంగా మారింది. ఈ భూమి యజమాని అనుకుంటున్న వ్యక్తి విదేశాల్లో ఉంటాడని, ఈ క్రమంలో ఇతని "అనుచరులు" కొందరు ఈ వ్యవహారాన్ని చక్కదిద్దడానికి శాయ శక్తులా కృషి చేస్తున్నట్టు తెలిసింది. ఈ విషయమై జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రామ్ మోహన్ ను వివరణ కోరగా ఇటీవల జరిపిన జాయింట్ సర్వేలో ఆ స్థలం రెవెన్యూ పరిధిలో లేనట్టు గుర్తించామని, అందువల్ల ఆ వ్యవహారం నీటి పారుదల శాఖ అధికారులు చూసుకోవాలని తెలిపారు. నీటి పారుదల శాఖ ఈఈ ఖాన్ ను వివరణ కోరగా రెవెన్యూ అధికారులు సర్వే జరిపి తమకు ఎలాంటి రికార్డులు గాని, నోటీసులు కాని ఇవ్వలేదని, వారు ఇచ్చిన సర్వే రిపోర్ట్ ఆదారంగా ఆ స్థలం బఫర్ జోన్ పరిధిలో ఉన్నట్టయితే చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు వాగు వెంబడి బఫర్ జోన్ పరిధిలోని కబ్జాకు గురైన



స్థలాన్ని కాపాడి ఇందుకు బాద్యులైన వారిపై కఠినంగా వ్యవహరించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### - అధికారుల నిర్లక్ష్యంతోనే బఫర్ జోన్ లో భూముల కబ్జా

**డా.కాయితి శంకర్,**
**సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు**



సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే విలువైన బఫర్ జోన్ భూములు కబ్జాకు గురవుతున్నాయి. తద్వారా వర్షాలు అధికంగా కురిసే సమయాల్లో జిల్లా కేంద్రం లోని గోవిందుపల్లి, మోతె శివార్లలో పలు కాలనీలు నీట మునిగిపోయే ప్రమాదం ఉందని తెలిసినప్పటికీ అధికారులు తీరు మార్చుకోకపోవడం బాధాకరం. ఉన్నతాధికారులు పకడ్బందీగా సర్వే జరిపించి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ పరిధిలోని భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలి.

# భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ

### - జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

లైంగిక వేధింపులు, గృహహింసకు, అత్యాచారం కు గురైన బాధితులకు న్యాయ, వైద్య, సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు ఒకే దగ్గర అందించాలన్న సంకల్పంతో భరోసా కేంద్రాని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. శనివారంజిల్లా పోలీస్ ప్రదాన కార్యా లయం లో భరోసా సెంటర్ పని తీరు, బాదిత మహిళలకు అందుతున్న సేవల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు ,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పోక్సో, అత్యాచార



కేసులలో బాధితులను హక్కున చేర్చుకొని, వారిలో ధైర్యాన్ని నింపి, వారి సమస్యకు సత్వర పరిష్కారం దిశగా అన్నిరకాల సేవలను భరోసా సెంటర్ నందు అందించాలని అన్నారు. డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలు న్న తమ దృష్టికి తీసుకురావాలని, ఒక్కొక్క విభాగానికి చెందిన సిబ్బంది అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకొని, తగు సలహాలు సూచనలు చేశారు.భరోసా సిబ్బందిని ఉద్దేశించి ఎస్పి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎల్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబా టులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయ కుండా అన్ని శాఖల అధికారులతో కో-ఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలని అన్నారు. భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగా హన కల్పించాలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని ఎస్పీ అభినం దించారు. ఈ సమావేశంలో CCS ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ అనూష ,లీగల్ అడ్వయిజర్ మౌనిక,భరోసా సిబ్బంది సుజాత ,ప్రతిభసునీత, లక్ష్మీ పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిపై పోలీస్ స్టేషన్‌లో బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**

మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అసత్య ఆరోపణలు చేస్తూ ఆయన వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్న సిఎం రేవంత్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం హుజురాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ కు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయ విమర్శలు చేయడం వేరు, వ్యక్తిత్వాన్ని తగ్గిస్తూ అవమానపరుస్తూ సిఎం రేవంత్ రెడ్డి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కూడా కించపరుస్తున్నాడని అన్నారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి ఆయన స్థాయికి తగ్గి ఇష్టం వచ్చిన రీతిలో కేటీఆర్ పై ఆరోపణలు చేస్తున్నారని



అన్నారు. ఇలాంటి ఆరోపణలు చేయడం సిఎం రేవంత్ రెడ్డి మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ కొండాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, ముత్యం రాజు, ముక్క రమేష్, కుమారస్వామి, ఉమామహేశ్వర్, నాయకులు గందె శ్రీనివాస్, నరేష్, కృష్ణ, కుమార్, ఇమ్రాన్, కమలాకర్ గౌడ్, రోషేందర్, డిష్ రమేష్, లక్ష్మణమూర్తి, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా శాతవాహన యూనివర్సిటీలో 9 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలన విభాగం మొదటి అంతస్తు నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. అంతర్గత నీటి సరఫరా పైప్ లైన్ పనులకు (రూ.2.10 కోట్లు) శంకుస్థాపన చేసిన అనంతరం, పునరుద్ధరించిన ఆడిటోరియంను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతి, వీసీ ఉమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "యూనివర్సిటీ అభివృద్ధికి గతంలో ఎంపీగా ఉన్నప్పటినుంచి కృషి చేస్తున్నాను. కొత్తగా ఇంజనీరింగ్, లా, ఫార్మసీ కాలేజీలు ఏర్పడ్డాయి. విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందంజ వేయాలి," అన్నారు."ఇప్పటికే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. మార్చిలోపు మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచాం. భవిష్యత్తులో శాతవాహన యూనివర్సిటీని రాష్ట్రంలో అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్తాం," అని పేర్కొన్నారు.

# ఎగువమానేరుకు జలకళ

**- ఉప్పొంగి ప్రవహిస్తున్న పాల్వంచ వాగు...**

**- ఎగువ మానేరులోకి భారీగా వరద నీరు**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టులోకి పాల్వంచ వాగు నుంచి వస్తున్న వరద నీటితో నీటిమట్టం పెరుగుతుంది.గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి జిల్లా పాల్వంచ వాగు ఉధృతంగా ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో ఎగువ మానేరు జలాశయంలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఈ వరద ఇలాగే కొనసాగితే వారం రోజుల్లో ఎగువ మానేరు పూర్తిస్థాయిలో నిండి మత్తడి దుంకుతుందని ఆయకట్టు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## హాస్టల్‌ను సందర్శించిన సాంఘిక, సంక్షేమ శాఖ అధికారులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని ఎస్సీ బాలుర హాస్టల్ ను శనివారం సాంఘిక సంక్షేమ శాఖ అధికారి డిడి నాగైలేశ్వర్ సందర్శించారు. ఎస్సీ హాస్టల్ లో రాత్రి ఒక విద్యార్థి సిగరెట్, మద్యం సేవించాడన్న విషయంపై వివరాలు సేకరించారు. ఆ సందర్భంలో ఉన్న విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు ఎవరు ఉన్నారు, ఎవరు లేరు అన్నది తెలుసుకొని సిబ్బందికి తమ విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు పలు విషయాలను వివరించారు. తమ భవిష్యత్తు కోసం ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాలుపంచుకోరాదని, ఏదైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు కానీ, అధికారులకు కానీ తెలియజేయాలని అన్నారు. క్రమశిక్షణ లేకుండా మద్యం సేవించిన విద్యార్థిని హాస్టల్ నుంచి తొలగించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏఎస్ డబ్ల్యూఓ విజయ పాల్ రెడ్డి, వార్డెన్ కొలిపాక సుమన్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# వాగులో చిక్కుకున్న కూలీలు

## - కాపాడిన యువకులు - బ్రిడ్జి నిర్మాణం చేయాలని గ్రామస్తుల వేడుకోలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం జొన్నల మల్యాల సమీపంలోని నక్కల వాగులో కూలీలు చిక్కుకున్నారు. మల్యాల నుండి పోచంపల్లి వెళ్లే దారిలో నక్కల వాగు అవతలి ఒడ్డు వైపు ఉన్న రైతుల పొలాల్లో ఉదయం వరి నాట్ల కోసం పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గ్రామం నుండి 15 మంది కూలీలు రావడం జరిగింది. ఉదయం వర్షం అంతంతమాత్రంగా ఉండడంతో అవతలి వైపుకు దాటిన కూలీలందరూ పని ముగించుకుని తిరిగి వచ్చే క్రమంలో మధ్యాహ్నం కురిసిన కొండపోత వర్షానికి నక్కల వాగు ఉధృతం అయి అందులో చిక్కుబడిపోయారు. వెంటనే విషయం తెలుసుకున్న మల్యాల గ్రామానికి చెందిన కొందరు యువకులు తాళ్ల సహాయంతో కూలీల అందరిని క్షేమంగా బయటికి తీసుకొచ్చారు.





వాగు దాటే క్రమంలో ఇద్దరు మహిళలు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. కూలీ కోసం వస్తే ప్రాణాల మీదికి వచ్చిందంటూ ఒడ్డుకు చేరుకున్న మహిళలు ఊపిరి పీల్చుకుని ఆవేదనతో చెప్పారు. మల్యాల గ్రామానికి చెందిన వేల్పుల సంపత్, రాపర్తి వేణు, రాపర్తి మల్లయ్య, శీలం సుధాకర్ రెడ్డి, శీలం ప్రభాకర్ రెడ్డి, లెక్కల వేణుగోపాల్ రెడ్డి, వేల్పుల కల్పన, మూడెత్తుల సదయ్య, ఆకుల ప్రమీల, ఇందుర్తి సదయ్య, బొడ్డు రాజయ్య, గడ్డం రమేష్, పడాల కుమార స్వామి, మూడెత్తుల శంకరయ్య, ఇందుర్తి నాగరాజు లు ధైర్యంగా వాగులోకి దిగి తాడు సహాయంతో వారందరినీ కాపాడారు. ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణా రావు ఇచ్చిన వాగ్దానం ప్రకారం వెంటనే నక్కల వాగుపై బ్రిడ్జిని నిర్మించి తమ కష్టాలను తీర్చాలని మల్యాల గ్రామస్తులు కోరుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎన్నిసార్లు విన్నవించినా కూడా ఎవరూ పట్టించుకోవడంలేదని.. నిత్యం వాగు దాటి వ్యవసాయ పనులు చూసుకోవడానికి అవతలి వైపుకు వెళ్లక తప్పని పరిస్థితులు ఉన్నాయని, ఏ క్షణంలో ఏమవుతుందో తెలియక ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో ఈ వాగులో మల్యాల గ్రామానికి చెందిన మామిడి కొమురయ్య ఎడ్ల బండితో సహా కొట్టుకుపోవడం జరిగిందని ఈ ప్రమాదంలో ఎడ్లు చనిపోవడం కూడా జరిగిందిని. అలాగే మీర్జంపేట గ్రామ సెక్రటరీగా పనిచేసిన ఒక ప్రభుత్వ ఉద్యోగి కూడా తన వాహనంతో సహా ఇదే వాగులో కొట్టుకొని పోయి చనిపోయాడు. ఇలా ఇంకెన్ని మరణాలు సంభవిస్తే మా బతుకులు బాగుపడుతాయని అంటూ గ్రామస్తులు ఆవేదనతో చెబుతున్నారు.

## బీసీ గణన లెక్కలు గ్రామా మండల జిల్లాల వారీగా, జాబిత ప్రకటించాలి

**సూర్య కోరుట్ల రూరల్**

బీసీ రిజర్వేషన్ల రగడ దేశ రాజధాని కి తీసుకువెళ్లినా బిజెపి కాంగ్రెస్ నాయకులు ఇటీవల ప్రతిష్టాత్మకంగా బీసీకుల గణన గ్రామ మండల వారీగా నిర్వహించామని అబద్ధపు మాటలతో బీసీ ప్రజలను మాయ మాటలతో కాంగ్రెస్, బిజెపిలు, ఏక సమన్వయంతో ఏ కుమ్మక్కై బీసీలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పెద్దలు. ఇప్పటివరకు గ్రామ మండల స్థాయిలో కూడా వాటి జాబిత ప్రచురణ చేసి. ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. కోరుట్ల మండల పార్టీ ఉపాధ్యక్షులు టిఆర్ఎస్ వనత డుపుల అంజయ్య, డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ లెక్కలన్నీ దొంగవేనని ఒక వైపు చెబుతుంటే లేదు మేము పారదర్శకంగానే బిసి కులగణన పూర్తి చేశామని అబద్ధపు మాటలు నిమ్మ పలుకుతున్నారని అధికారి కాంగ్రెస్ పార్టీ తెలియజేయడం వీరి ఇరువురి మధ్యలో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికైనా మండల గ్రామ స్థాయిలో వాటి లెక్కల్ని గ్రామపంచాయతీ మండల ఆఫీసులో ఉంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్. పార్టీ నాయకులు రాజన ర్సయ్య ముత్తయ్య చెప్పాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు. అసలైన బీసీ లకు ఇప్పటికైనా న్యాయం చేయాలని, టిఆర్ఎస్ పార్టీ కోరుట్ల మండలం ఉపాధ్యక్షులు మరియు కల్లూరు మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య తెలిపారు.

## పారమిత పాఠశాలలో ఘనంగా కార్గిల్ విజయదినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో కార్గిల్ విజయ దినోత్సవ్ ను పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఆర్మీ కెప్టెన్ నరెడ్డి ఇంద్రాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థు లు చక్కటి దేశభక్తిని ప్రతిబింబించే నృత్యాలు, గీతాలు ఆలపించి కార్గిల్ యుద్ధ అమర వీరులకు నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయ సిబ్బంది ముఖ్య అతిథి అయిన రిటైర్డ్ ఆర్మీ అధికారి ఇంద్రాకర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, టి.యస్.వి.రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లు పొందడం బీసీల హక్కు

### - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల అర్బన్**



42 శాతం రిజర్వేషన్లు పొందడం బీసీల హక్కు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో శనివారం మీడి యా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాసనసభ,శాసన మండలిలో బిసి రిజర్వేషన్ల పై బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు సుముఖత వ్యక్తం చేసాయి అన్నారు. గవర్నర్ బీసీ రిజర్వే షన్లపై కేంద్ర హెూమ్ శాఖ కు నివేదించాల్సిన అవసరం లేదు అన్నారు. గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలకు రాజముద్ర వేయిలి అన్నారు. కేంద్రం 9 వ షెడ్యులు లో బిసిలకు కల్పించాల్సిన 42 శాతం రిజర్వేషన్ల ను చేర్చ డానికి నాన్చివేత దోరణి అవలంబిస్తుంది అన్నారు. గవర్నర్ కేంద్రానికి ఏజెంట్ కాదు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను అమలు చేయడం అయిన బాధ్యత అని గుర్తు చేశారు. అసెంబ్లీ, శాసన మండలిలో అనుకూల ంగా వ్యవహరించిన బిజెపి నాయకులు కేంద్రంలో తమ బాధ్యతను నిర్వర్తిం చడం లేదు, విజ్ఞులైన కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ పై అడ్డుపడుతున్నారు బీసీ రిజర్వే షన్ హిందూ, ముస్లింల కు సంబంధించిన విషయం కాదు అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొత్త మోహన్, బండ శంకర్ గాజుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## డీఎస్పీ మహేష్ బాబు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్**



హుజురాబాద్ ఏసీపీ మాధవి భర్త, ఇటీవల మరణించిన డీఎస్పీ మహేష్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నివాళులు అర్పించారు. మాధవి నివాసానికి వెళ్లిన ఆయన మహేష్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మహేష్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న బండి సంజయ్, భోరున విలపించిన ఏసీపీ మాధవిని ఓదార్చారు. ఆమె కుమా రులకు ధైర్యంగా ఉండి, తండ్రి ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. మాజీ మేయర్ సునిల్ రావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## నర్సింగ్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్


**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో గల నర్సింగ్ కళాశాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డైనింగ్ హాల్, వంట గది, స్టోర్ రూమ్, క్లాస్ రూమ్, పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని,భోజనం నాణ్యతను పరిశీలించారు. మౌలిక వసతులను విద్యార్థులను అడిగి తెలు సుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం మెడికల్ నర్సింగ్ విద్యార్థులతో కలిసి శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ భోజనం చేశారు.

## విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేం ద్రానికి చెందిన సరిపెల్లి అభినయ ఇటీవల వెల్లడైన నవోదయ ఫలితాలలో సిటు సాధించినందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం రోజున శాలువతో సన్మానించి నగదు పురస్కారం అందించారు భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, జలపతి,తోకల శ్రవణ్, విజయ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఎన్సిసి-“ఏ” సర్టిఫికెట్ల పంపిణీ




**సూర్య కరీంనగర్**

కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ఎన్సిసి “ఏ” సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రాథమిక స్థాయిలో దేశభక్తి భావాన్ని పెంపొందించాలన్నారు.విద్యతో పాటు సామాజిక బాధ్యతను నేర్చుకుంటూ, దేశం పట్ల విధేయత చూపేలా విద్యార్థులు ఎదగాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన “ఏ” సర్టిఫికెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 46 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ వి రాష్ట్రస్థాయి విద్యార్థి సదస్సుకు భారీగా తరలివెళ్లిన ఖని నాయకులు



**సూర్య గోదావరిఖని**


హైదరాబాదులో శనివారం నిర్వహించిన బిఆర్ఎస్వి రాష్ట్రస్థాయి సదస్సుకు రామగుండం బి ఆర్ సి వి కోఆర్డినేటర్ కొలుగూరి సాయికుమార్ ఆధ్వర్యంలో నాయకులు భారీగా తరలి వెళ్లారు.బణకచర్ల ప్రాజెక్టుతో కలిగే నష్టాలను ఈ సదస్సులో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పలువురు మంత్రులు పాల్గొని వివరించినట్లు సాయికుమార్ తెలిపారు. నాయకులు బండి ప్రదీప్, హరికిల్ల కళ్యాణ్, బెక్కం రవితేజ, మధు, శశి, జశ్వంత్, ఉమేష్, రణధీర్, సాయి నరేందర్, శ్రవణ్ తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

త్రిశక్తి ఆలయంలో

# అంగరంగవైభవంగా మహిళల లక్ష పుష్పార్చన

**సూర్య, కోరుట్ల టౌన్.**

కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ గణేశ నవ దుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం రోజున లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం లక్ష పుష్పార్చనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణ మాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవ బడుతుందని,అందులో భాగంగానే శ్రావణమాసం మొదటి శుక్రవారం ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి,అనంతరం లక్ష పుష్పార్చన నిర్వహించామని ఆయన తెలిపారు.దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం,సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దగా ఉవాచ తిథిలతో కూడా సంబంధం



లేకుండా అష్టమి,నవమి,అమావాస్య రోజుల్లో పూజలు,పండుగలు చేసే మాసం ఈ శ్రావణ మాసం మాత్రమే అందుకే దీన్ని అత్యంత శుభ ప్రదమైన మాసంగా భావిస్తారు.ఈ శ్రావణ మాసంలో శివకేశవులను నిష్ఠతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని కటుకం గణేష్ వెల్లడించారు. శ్రావణ సోమవారం,మంగళవారం, శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదేనని వివరించారు.ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం.ఈ శ్రావణ మాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు. అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు. అంతేకాక శ్రావణ మాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని ఆయన పేర్కొన్నా రు.ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కటుకం గణేష్ తెలిపారు. ఈ కార్య క్రమంలో గణేశ నవదుర్గా మండలి ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్,కోశాధికారి అడువాల ప్రభాకర్,సభ్యులు గాజుల రమేష్,లక్కంపల్లి విజయ్,చింతకింది సత్యనారాయణ,కార్తీక్, ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం జాప్యంపై ఎంపీ వంశీకృష్ణ ఆగ్రహం

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలో వేలాదిమంది కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించేందుకు వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి 2018 లోనే ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేసిన ఆసుపత్రి నిర్మాణంలో జాప్యంపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2025లో అనుమతినిచ్చినా ప్రాజెక్టు ఇంకా ప్రారంభ దశలోనే ఉండటంపై ఆయన జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలోని వేలాది మంది కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కార్మికులు పెద్ద రోగాల బారిన పడితే హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంద న్నారు. ప్రజా ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన ఈ ప్రాజెక్టులో జరుగుతున్న జాప్యం పరిపాలనా సమన్వయం లోపానికి నిదర్శనమని ఆయన దుయ్య బట్టారు. ప్రాజెక్టు పనులను తక్షణమే ప్రారంభించేలా ఈఎస్ఐ, రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. తక్షణమే స్పందించి పనులు ప్రారంభించకపోతే తాను స్వయంగా రంగంలోకి దిగి ఆందోళన చేస్తానని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు తన పోరాటం ఆగదని ఆయన తేల్చిచెప్పారు.

## జీవిత బీమాతో కుటుంబాలకు ధీమా..

**సూర్య, సెంటినరీ కాలనీ**



జీవిత బీమాతో కుటుంబాలకు ధీమా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీజీఎం గంగుల సతీష్ కుమార్ అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన పులిపాక మొండయ్య కుటుంబానికి 4 లక్షల 3,500 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కంపెనీలో 30 వేల రూపాయల ప్రీమియం కట్టి పాలసీ మొండయ్య తీసుకున్నారు. రెండు సంవత్సరాల అనంతరం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో నామిని అయినటువంటి అమృతకు బీమా చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నేటి కాలాన ప్రతి మనిషికి బీమా అవసరమని పేర్కొన్నారు. అనుకోకుండా జరగరానివి జరుగుతున్నాయని దీనికిగాను వారి కుటుంబానికి బీమా చేదోడుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం రవీందర్, ఆర్ఎం వెంకటరాజ్యం, మేనేజర్లు వై మహేష్,మల్లెత్తుల శ్రీనివాస్ యూనిట్ మేనేజర్ డివో జనార్ధన్ (జాన్)లు గంగుల కుమార్, అనురాగాని శ్రీనివాస్,నాగరాజు,గుమ్మడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ముచ్చకుర్తి చంద్రమౌళి పటేల్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ముచ్చకుర్తి చంద్రమౌళి పటేల్ ను మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమ రావు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు శుక్రవారం వేములవాడలో జరిగిన కార్యక్రమంలో అట్టి నియామకపు పత్రాన్ని చంద్రమౌళి పటేల్ అందుకున్నారు. ఈ సందర్భంగా చంద్రమౌళి పటేల్ మాట్లాడుతూ కాపుల్లో ఎన్ని



విభేదాలున్నా పక్కనపెట్టి ఐక్యతతో ముందుకు వచ్చి కలిసి పనిచేయాలని కోరారు. రాజకీయంలో సమన్యాయం జరగాలంటే కాపులు అన్ని కులాలను కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తుల బలోపేతానికి కృషి చేస్తానని, రాష్ట్ర కార్యదర్శిగా తన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తిస్తానని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా చంద్రమౌళి పటేల్ ఎన్నిక కావడం పట్ల రామగుండం మున్నూరు కాపు పటేల్స్ సంఘం ప్రధాన కార్యదర్శి లక్కం భిక్షపతి, కుల్ల వెంకన్న పటేల్, సుతారి లక్ష్మణ్ బాబు పటేల్, మీసాల సతీష్ పటేల్, మార్గం సతీష్ పటేల్, శ్రీనివాస్ పటేల్, తిరుపతి పటేల్, తోట వేణు పటేల్‌తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## 'దుద్దిళ్ల ' కుటుంబానికి రుణపడి ఉంటా

**-కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



దుద్దిళ్ళ కుటుంబానికి రుణపడి ఉంటానని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన వైనాల రాజు మరియు కమిటీ డైరెక్టర్లు కమాన్ పూర్ మండల కేంద్రంలోని దివంగత శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబుకు పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు లకు కృతజ్ఞతలు అని అన్నారు. తాను ఎఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ గా రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని అలాగే సకాలంలో రైతుల యొక్క ధాన్యం కొనుగోలులో అయ్యేలా చూస్తానని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు అండతో రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. డైరెక్టర్ల తో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ పక్క భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని అలాగే నూతన గిడ్డంగి ఏర్పాటుకు మంత్రి తో మాట్లాడటం జరుగుతుందని అన్నారు. చైర్మన్ వైనాల రాజు వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, డైరెక్టర్లు ఇనగంటి భాస్కరరావు, ముస్కుల నరేందర్ రెడ్డి, సురభి జగన్ మోహన్ రావు, పుల్లెల సతీష్, సిద్దం మురళి, గుగులోతు ప్రవీణ్ నాయక్, బుచ్చారావు, గుండా భాస్కర్, గుమ్మడి వెంకన్న, ఆరెల్లి శ్రీనివాస్‌తో పాటు బొద్రావు శంకర్, చొప్పరి శేఖర్, అనవేన సది, మాతంగి సది, గండేపల్లి రవి, బొజ్జ సతీష్, గుండేటి రమేష్, కామెర నరేష్, దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బోధన నైపుణ్యత పెంచడం కొరకే అధ్యాపకులకు శిక్షణ

**- జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉత్తమ బోధన నైపుణ్యత పెంచడం కొరకే ...అధ్యాపకులకు శిక్షణ ఇచ్చామని జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ అన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల నైపుణ్యత పెంచడానికై ఎడ్యునెట్ తో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శనివారం ముగిసింది. ఐదు రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న 18 మంది అధ్యాపకులకు ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ సర్టిఫికెట్లను అందజేశారు. ఎడ్యునెట్ కు చెందిన సాంకేతిక నిపుణులు అధ్యాపకులకు సాంకేతిక, బోధన నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బోధన అనేది ఒక నిరంతర అధ్యయన ప్రక్రియ అని, అధ్యాపకులు కొత్తగా ఎదుగుతున్న సాంకేతికతలను నిత్యం మెరుగుపర్చుకునేందుకు ఇలాంటి శిక్షణలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఫ్యాకల్టీ నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు చెప్పాలని సూచించారు. ఎడ్యునెట్‌కు చెందిన శిక్షకులు సుమిత్, పవన్లు పూర్తి స్థాయి ఫిజికల్ మోడ్‌లో వివరించారు. ఎడ్యునెట్ కింద ఎంపికైన 40 మంది విద్యార్థులకు శిక్షణ పొందిన అధ్యాపకులు సమగ్రంగా శిక్షణ ఇవ్వనున్నారు. పరిశ్రమలో ప్రస్తుతం ఉన్న డిమాండ్ సబ్జెక్టులు వీరు నేర్పిస్తారు. అలాగే ఉద్యోగాలు, ఇంటర్న్‌షిప్పు దరఖాస్తు చేసుకునేందుకు ఎడ్యునెట్ చేసుకున్న ఒప్పందం ప్రకారం విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తుంది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డాక్టర్ తిరుపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సైనికుల ధైర్యం, త్యాగం తరతరాలకు స్ఫూర్తి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సైనికుల ధైర్యం, త్యాగం తరతరాలకు స్ఫూర్తి అని లయన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణా రెడ్డి,ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్‌లు అన్నారు. కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో యుద్ధంలో అమరులైన జవాన్లకు కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ 1999లో భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్తాన్ కు మన దేశ ఆర్మీ పరాక్రమాన్ని చూపించిందన్నారు. ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుంచి పాకిస్తాన్ మీద యుద్ధభేరి మోగించి శత్రు సేనలను తరిమికొట్టిందన్నారు. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయిందని, నేడు కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా యుద్ధంలో అమరవీరులైన జవాన్లకు ఘనంగా నివాళులు అర్పిస్తూ, అమరవీరులు ఇచ్చిన ధైర్యం, దేశ ప్రజలకు ఇచ్చిన స్ఫూర్తిని గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు. మన మాతృభూమిని రక్షించుకోవడానికి మన సైనికులు తీవ్రమైన పరిస్థితుల్లో నిర్భయంగా పోరాడారు.ప్రతి సైనికుడికి మరియు వారి కుటుంబాలకు వారి త్యాగాలకు లయన్స్ క్లబ్ తరపున వందనం చేస్తున్నామన్నారు. మన స్వేచ్ఛకు జవాన్లు చెల్లించిన మూల్యాన్ని మనం ఎప్పటికీ మరచిపోకూడదన్నారు. నేటి తరం పిల్లలలో దేశభక్తిని పెంపొందించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎంపటి శేషి కుమార్,తాటి సంతోష్,గుండం జ్యోతి, అష్టకళ పల్లవి, వోద్నాల రాధాకిషన్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్లో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ శనివారం ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ, గంజాయి వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చు అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆలోచన మేరకు పోలీస్ పాఠశాల అనే ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. అందులో బాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు. పిల్లలకు సమాజంలో జరిగే సామాజిక అంశాలపై సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుంది అనే ఉద్దేశంతో పోలీస్ పాఠశాల కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం



జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు ,రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు ,సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కార్, బస్సుల్లో ప్రయాణించే టప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలు,హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత,రోడ్డు పై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించడం జరిగినది. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. విద్యార్థులు తమ దృష్టి కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. ఈ యొక్క కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుంధతి ట్రాఫిక్ సిబ్బంది సంతోష్ ,లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## పారమిత వరల్డ్ స్కూల్ నమూనా ఎన్నికల కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్ లో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి , అసెంబ్లీ, సాంస్కృతిక రంగానికి లీడర్లను ఇ-బ్యాలెట్, పేపర్ బ్యాలెట్ విధానంలో ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులే బూత్ అధికారులుగా,ఎలక్షన్ అధికారులుగా, ప్రిసైడింగ్ అధికారిగా,ఎన్నికల అధికారిగా విద్యార్థులు విధులను నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను విద్యార్థులను పాఠశాల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించి, ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న ప్రాధాన్యతను, విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తులో ఈ విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా మరియు ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, రమణ, వినోద్ రావు,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, సాంఘీక ఉపాధ్యాయులు స్వామి , అలోక్ ఇంట్రా మ్యూరల్ కమిటీ మెంబర్ కె.శ్రీనివాస్ ,పి.ఈ.టి లు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఆర్ తో ప్రాణదానం

**- నర్సింగ్ కళాశాల నిర్మాణానికి నా వంతు సహకారం అందించా**

**- కళాశాలలో సమస్యలు పరిష్కరిస్తా**

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



సరైన సమయంలో సరైన విధానంలో సిపిఆర్ అందించడం ద్వారా బాధితులకు ప్రాణదానం చేసి ప్రాణదాతగా నిలవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ నర్సింగ్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. శనివారం జగిత్యాల నర్సింగ్ కళాశాలలో రోటరీ క్లబ్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ,ఆఫీ ప్రివెంటివ్ హెల్త్ క్లినిక్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సి పీ ఆర్ ట్రైనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ విధానాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. సి పి ఆర్ ట్రైనింగ్ విద్యార్థులు ఇష్టం తో నేర్చుకోవడం వల్ల సమాజానికి చాలా ఉపయోగంగా అత్యవసర సమయం ల్లో చికిత్స చేసి ఒక ప్రాణ ధాత గా మారవచ్చు అన్నారు. నర్సింగ్ కళాశాల నిర్మాణానికి తన వంతుగా పూర్తి సహకారం అందించడం అందించానన్నారు. కళాశాలలో పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటిని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లిల్లీ మేరీ, రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ సిరిసిల్ల శ్రీనివాస్,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, బొడ్ల జగదీష్, ,డా.సతీష్, డా.శ్రీకాంత్,డా.లవ కుమార్, వైద్యులు,విద్యార్థులు,ప్రొఫెసర్ లు,అసిస్టెంట్ ప్రొఫెసర్ లు,తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ పరిస్థితులు వచ్చేంతవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**1సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గత ఐదు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల వాతావరణ శాఖ పెద్దపల్లి జిల్లాకు ఆరంజ్ అలెట్టు జారీ చేసిన నేపథ్యంలో సాధారణ పరిస్థితిలో వచ్చేంత వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోప గోని సారయ్య గౌడ్ అన్నారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలకు వరద నీరు చేరి ఇబ్బందులు ఏర్పడిన సందర్భంలో అధికారులకు గాని, తమకు సమా చారం అందించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు వరద నీరు వెళ్లే ప్రాం తంలో కల్వర్టులు మరియు రోడ్లపై నీటిమట్టాన్ని చూసి జాగ్రత్తగా దాటా లన్నారు. అవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు బయటకు రావద్దని, చెరువులు, కుంటలు, వాగులు, డ్యాం ల వద్దకు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. చెట్ల కింద, కూలిపోయే పాత ఇండ్ల కింద, శిదిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో పొలాల వద్ద విద్యుత్ స్తంభాలను, స్టార్టర్లను ముట్టుకోవద్దని, సాధారణ పరిస్థితి ఏర్పడేం తవరకు ప్రజలు అన్ని విధాలుగా జాగ్రత్తలు పాటించాలని సారయ్య గౌడ్ సూచించారు.

## ఓసీపీ-2 విస్తరణ కొరకు....ఆర్&బి రోడ్డు మరలింపుకు రూ. 24.33 కోట్ల నిధులు మంజూరు

**- 88 ఎకరాల భూమికి క్లియరెన్స్**

**- పెరిగిన మరో 10 సంవత్సరాల జీవిత కాలం**

**- శ్రీరామ్ సాగర్ ఎల్-6 కెనాల్ మరలింపుకు రూ.20 కోట్ల ఆదాకు ప్రణాళికలు**

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్&బి రోడ్డు పక్కన చేరిన ఓసీపీ-2 క్వారి

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 విస్తరణ ప్రాజెక్టు లో బొగ్గు ఉత్పత్తి చేయడానికి అన్ని రకాల పనులు వేగవంత మయ్యాయి. ముఖ్యంగా ఓసీపీ-2 ప్రాజెక్ట్ మూతపడుతుందనే వాదన ఊపందుకున్న క్రమంలో ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు తనవంతుగా భూసేకరణపై పూర్తిస్థాయిలో సక్సెస్ అయ్యారు. మంత్రి శ్రీధర్ బాబు, సి&ఎండీ సునావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు ఎల్.వి సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, డి.సత్యనారాయణ ల సహకారం తో 88 ఎకరాల భూ సేకరణ చేశారు. ఈ క్రమంలో పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలో లద్నాపూర్ గ్రామం వద్ద క్వారీకి ఆర్&బి రోడ్డు అడ్డంకిగా మారింది. దీంతో ఈ ప్రాంతంలో 20/0 నుంచి 22/0 మధ్య దూరం లో 1.6 కి.మీ మీటర్ల దూరం నూతన రోడ్డు మరలించి వేయడానికి రూ. 24.33 కోట్ల నిధులు సీ&ఎండీ ఎన్.బలరాం నాయక్ మంజూరు చేసారని జీఎం నరేంద్ర సుధాకర్ రావు తెలిపారు. త్వరలో ఆర్&బి అధికారులతో, సింగరేణి అధికారులు ఏం.ఓ.యు చేసుకుంటారు. దీనికి తోడు రూ. 465.63 కోట్ల నిధులతో 3 సంవత్సరాలలో 673 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ (ఓ.బి.) తీయడానికి టెండర్లు పిలిచారు. ఈ నెల 29 వ తేదీ లోగా టెండర్ ప్రక్రియ పూర్తి అవుతుంది. మొత్తం మీద 88 ఎకరాల భూమి లో 2500 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి, 13 లక్షల బొగ్గు నిల్వలు ఉండగా,10 సంవత్సరాల వరకు బొగ్గు తీయవచ్చు.

**ఎల్ -6 కెనాల్ మరలింపు సింగరేణి భారీ యంత్రాలతోనే...**

ఓసీపీ -2 విస్తరణకు అడ్డంకి గా మారుతున్న శ్రీరాంసాగర్ ఎల్ -6 కాలువను సింగరేణి భారీ వాహనాలతో తవ్వాలని నిర్ణయించారు. ఇప్పటికే ఈ తవ్వకాలకు రూ.12.50 కోట్ల నిధులు మంజూరు కాగా, జీఎం నరేంద్ర సుధాకర్ రావు మాత్రం సింగరేణి వాహనాలతో తవ్వాలని నిర్ణయించారు. 2.3 కిలోమీటర్ల దూరంతో ఎల్-6 కెనాల్ ను భారీ యంత్రాలతో తవ్వించితే సుమారు రూ.20 కోట్లు సంస్థ కు ఆదా అవుతుందని చెప్పవచ్చు. లద్నాపూర్, రాజాపూర్ ప్రాంతం నుంచి మరలించి తిరిగి సిద్దిపల్లి -అక్కేపల్లి వద్ద కలపాలని నిర్ణయించారు.

## బి ఆర్ ఎస్ వి రాష్ట్రస్థాయి విద్యార్థి సదస్సుకు భారీగా తరలివెళ్లిన ఖని నాయకులు

**సూర్య గోదావరిఖని**

హైదరాబాదులో శనివారం నిర్వహించిన బిఆర్ఎస్వి రాష్ట్రస్థాయి సదస్సుకు రామగుండం బి ఆర్ సి వి కోఆర్డినేటర్ కొలుగూరి సాయికుమార్ ఆధ్వర్యంలో నాయకులు భారీగా తరలి వెళ్లారు.

## నేడు జూడో సబ్ జూనియర్స్ ఎంపిక పోటీలు

**సూర్య కరీంనగర్**

ఈనెల 27 ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్- జూనియర్, క్యాడెట్ విభాగంలో జిల్లా స్థాయి జూడో ఎంపిక పోటీలు కరీంనగర్ లోని ప్రాంతీయ క్రీడా పాఠశాల నందు నిర్వహించబడును అని జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాదవేణి వినయ్, దామోదర్ లు తెలిపారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు ఒరిజినల్ వెంట తీసుకొని రావాలని సబ్-జూనియర్ విభాగంలో పాల్గొనే బాలబాలికలు 2011,2012,2013 సంవత్సరంలో జన్మించి ఉండాలి. సబ్ -జూనియర్ బాలురు : -30,-35,-40,-45,-50,-55,-60, 66o66 కేజీలు... సబ్ -జూనియర్ బాలికలు: -28,-32,-36,-40,-44,-48,-52,-57,o57 కేజీలు ఉండవలెను. క్యాడెట్ విభాగంలో పాల్గొనే బాలబాలికలు 2008, 2009, 2010 సంవత్సరరంలో జన్మించి ఉండాలి. క్యాడెట్ బాలురు : -50,-55,-60,-66,-73,-81,-90,o90 కేజీలు ...క్యాడెట్ బాలికలు:-40,-44,-48,-52,-57,-63,-70,o70 కేజీలు ఉండవలేయును అని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఆగష్టు నెల 5, 6, తేదీలలో వరంగల్లో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో పాల్గొంటారు అని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారుని, క్రీడాకారులు పోటీల ఇతర సమాచారం కోసం జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్, సెల్ నెంబర్ 9849431321 సంప్రదించగలరని తెలిపినారు.

## ఘనంగా కార్గిల్ విజయ దినోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**



భారత సరిహద్దుల వద్ద వాస్తవాధీన రేఖను దాటి,మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని సుమారు 80 రోజుల విరోచిత పోరాటంతో తరిమికొట్టి 1999 జూలై 26న "ఆపరేషన్ విజయ్" విజయవంతంగా పూర్తి చేసిన భారత సైనికులకు వందనాలు తెలుపుతూ కార్గిల్ యుద్ధంలో ప్రాణాలను అర్పించిన 527 మంది వీర సైనికులకు నివాళి అర్పించి వారి ధైర్యం,సాహసం,త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని వారి త్యాగాలకు యావత్ భారతదేశం పాదాభి వందనం చెస్తోందని మాట్లాడారు. బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో "కార్గిల్ విజయ్ దివస్" సందర్భంగా శనివారం అమరులైన వీర జవాన్లకు కొవ్వత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధవేని మహేష్,ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్,ఎర్ర రాజేందర్,తాజా మాజీ కౌన్సిలర్లు మాదవేణి నరేష్,పెండెం గణేష్,సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాసరావు, గిన్నెల శ్రీకాంత్,ఉపాధ్యక్షులు ఉరుమాండ్ల బ్రహ్మం,కమటం ఉదయ్, ఆదిపల్లి మహేష్ గౌడ్,తోట రాజేశం,ముల్క అంజనేయులు,కిషన్ మోర్చా అధ్యక్షులు నారాయణరెడ్డి,కార్యదర్శులు మ్యకల గణేష్ ,చేట్టిపల్లి ఓం ప్రకాష్,బీజేవైఎం నాయకులు అందుర్తి రమేష్,పంబాల అజయ్,సంకు రమేష్,కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.